నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం
మార్కాపురం
బాపట్ల
బుధవారం 4 ఫిబ్రవరి 2026 | పేజీలు 8





ఢిల్లీలో లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాను ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్, నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకరరెడ్డిలు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.

# వసతిగృహ విద్యార్థులపై ప్రత్యేక ఫోకస్

- పది, ఇంటర్‌లో 100 శాతం ఉత్తీర్ణతే లక్ష్యం
- వసతి గృహాల విద్యార్థులపై ప్రత్యేక ఫోకస్
- పదో తరగతి, ఇంటర్ పరీక్షలకు 40 రోజుల కార్యాచరణ
- గ్రేడ్‌ల పెంపే లక్ష్యం.. ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ
- షైనింగ్ స్టార్, రైజింగ్ స్టార్‌తో మెరుగైన ఫలితాలు
- ఆరోగ్యం, పోషణ, పారిశుద్ధ్యంపై రాజీలేదు
- మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి

8 లో...



## అతిపెద్ద పర్యాటక కేంద్రంగా
# బాపట్ల సూర్యలంక

### గోవా బీచ్‌స్థాయిలో సూర్యలంక బీచ్ అభివృద్ధి
### సూర్యలంక, పాండురంగాపురం బీచ్‌లను పరిశీలించిన సింగపూర్ అధికారుల బృందం, కలెక్టర్

సూర్యప్రతినిధి, బాపట్ల

గోవా బీచ్ స్థాయిలో సూర్యలంక బీచ్‌ను అభివృద్ధి చేస్తున్నామని, వచ్చే ఐదేళ్లలో అతిపెద్ద పర్యాటక ప్రాం తంగా బాపట్ల మారిపోతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ తెలిపారు. సూర్యలంక బీచ్, పాండు రంగాపురం బీచ్‌లను సింగపూర్ ప్రభుత్వ అధికారుల బృందం, జిల్లా కలెక్టర్ కలిసి మంగళవారం పర్యటిం చారు. సూర్యలంక బీచ్‌లో జరుగుతు న్న స్వదేశీ దర్శన్ పర్యాటక అభివృద్ధి ప్రాంతాలను పరిశీలించారు. సూర్య లంక బీచ్ గుంతలు లేకుండా సజావుగా సురక్షితమైన ప్రాంతమని చెప్పారు. సున్నితమైన సన్న ఇసుక, పరిశుభ్రంగా ఉండే బీచ్ సూర్యలంక కావడం దీని ప్రత్యేకత అని వివరిం చారు. రైలు, బస్సులు సౌకర్యం జిల్లా కేంద్రానికి ఉండగా, అక్కడి నుంచి కేవలం ఎనిమిది కిలోమీటర్ల దూరం



లో సూర్యలంక బీచ్ ఉండడం పర్యాటకులకు అనువైన ప్రాంతంగా చెప్పారు. భారత వైమానిక దళం సూర్యలంక బీచ్‌కు సమీపంలో ఉండడం సురక్షిత ప్రాంతం అన్నారు. ఇక్కడ ఒంటెలు, గుర్రాలపై స్వారీ చేయడం సందర్శకులను ఎంతగానో ఆకర్షిస్తాయన్నారు. ప్రతిరోజు సాధార ణంగా సూర్యలంక బీచ్‌కు మూడు నుంచి నాలుగు వేలమంది పర్యాట కులు వస్తుంటారని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా స్వదేశీ దర్శన్ కింద సూర్యలంక బీచ్ ను అభివృద్ధి చేస్తున్నాయన్నారు. ఎంతో కాలంగా ఎండు చేపలు, ఎండు రొయ్యల విక్రయాలు, సముద్ర జలాల నుంచి లభించే తాజా ఆహార పదార్థాలు ఇక్కడ లభిస్తాయన్నారు. పర్యాటకులను కనువిందు చేసే అనువైన ప్రాంతం కావడంతోనే

మిగతా 6లో

## రామాయపట్నం పోర్టుకు
# సింగపూర్ అధికారులు

### పోర్టు అభివృద్ధిపై క్షేత్రస్థాయిలో పరిశీలన -పెట్టుబడులకు అనుకూలతపై సంతృప్తి

కందుకూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్‌లో పోర్టు అభివృద్ధి, పెట్టుబడుల దిశగా సింగపూర్ భాగస్వామ్యం మరింత బలపడు తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జూలై 2025లో చేపట్టిన సింగపూర్ పర్యటన సందర్భంగా జరిగిన చర్చల ఫలితంగా, సింగ పూర్ ప్రతినిధుల బృందం ప్రకాశం జిల్లా రామాయపట్నం పోర్టును పరిశీలించింది. సింగపూర్ ఎకనామిక్ డెవలప్మెంట్ బోర్డ్ తరపున ఎకనామిక్ కన్సల్టెంట్ చువా (రిటైర్డ్), సింగపూర్ కోఆపరేషన్ ఎంటర్‌ప్రైజ్‌కు చెందిన థాయ్, నిషా, వాణిజ్యపరిశ్రమల శాఖ ప్రతినిధి ఫ్రాన్సిస్‌లు అమరావతి ఎకనామిక్ రీజియన్‌లో భాగంగా జరుగుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు రామాయపట్నం పోర్టును సందర్శించి నిర్మాణ పురోగతి, నిర్వహణ సామర్థ్యం, విస్తరణ ప్రణాళికలు, ఉపాధి అవకాశాలపై అధికారులతో చర్చలు జరిపారు. పోర్టుకు అనుసంధానమైన



రోడ్డు, రైలు రవాణా సౌకర్యాలు, భూ సేకరణ స్థితిగతులు, భవిష్యత్‌లో చుట్టుపక్కల ప్రాంతాల్లో జరిగే ఆర్థిక అభివృద్ధిపై పోర్టు అధికారులు వివరించగా, సింగపూర్ ప్రతినిధులు సంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏపీ తీరప్రాంతం వెంబడి ప్రతి 50 కిలోమీటర్లకు ఒక పోర్టు అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ఈ క్రమం లో సింగపూర్‌లోని ట్యూస్ పోర్ట్ మోడల్‌ను రామాయపట్నంలో అమలు చేయాలనే యోచనలో ఉంది. రామాయపట్నం పోర్టుకు సంబంధించిన తొలి విడత పనులు ఇప్పటికే దాదాపు 80 శాతం పూర్తయ్యాయి. ఇటీవల జిల్లా కలెక్టర్ రాజాబాబు కూడా పనుల పురోగతిని పరిశీలించారు. సింగపూర్‌కు చెందిన సంస్థలు ఆటోమేషన్, గ్రీన్ పోర్ట్ విధానాలు, రియల్ టైమ్ కార్గో ట్రాకింగ్ వంటి ఆధునిక సాంకేతికతను అందించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. రామాయపట్నం పోర్టు కార్యకలాపాలు ప్రారంభమైతే రాష్ట్రానికి భారీ పెట్టుబడులు, స్థానిక యువతకు విస్తృత ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వం ఆశాభావం

మిగతా 6లో

# రానున్న అయిదేళ్లలో పారిశ్రామిక హబ్‌గా ప్రకాశం

### సింగపూర్ ప్రభుత్వ అధికారుల బృందంతో కలెక్టర్ సమావేశం
### పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు వివరణ
### వికసిత్ భారత్-2047, స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యంతో ముందుకు వెళ్దాం: కలెక్టర్ పి.రాజాబాబు

సూర్యప్రతినిధి, ఒంగోలు

రాబోవు ఐదేళ్ళలో ప్రకాశం జిల్లా పారిశ్రామిక హబ్‌గా మారనుందని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు తెలిపారు. అమరా వతి ఆర్థిక మండలిలో భాగంగా జిల్లాలో అభివృద్ధి చేస్తున్న ప్రాంతాలను సందర్శించేందుకు సింగపూర్ ప్రభుత్వ అధికారుల బృందం మంగళవారం జిల్లాకు చేరుకుంది. తొలుత బృందం రామాయపట్నంను సందర్శించిన అనంతరం ఒంగోలు కలెక్టరేట్‌కు వచ్చిన సింగపూర్ ప్రభుత్వ అధికారుల బృందానికి జిల్లాలోని అధికారులు పూల మొక్కలతో ఘనంగా ఆహ్వానం



పలికారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.రాజా బాబు, సింగపూర్ బృందం సభ్యులతో సమావేశమై ప్రకాశం జిల్లా, మార్కాపురం జిల్లాల భౌగోళిక స్వరూపం, పారిశ్రామికహబ్‌గా మారుటకు గల అవకాశాలు, పరిస్థితులు, అందుబాటులో ఉన్న వనరులు, పారిశ్రామిక అభివృద్ధికి రూపొందించిన మాస్టర్ ప్లాన్‌ను సింగపూర్ ప్రభుత్వ అధికారుల బృందానికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజల తలసరి ఆదాయం

మిగతా 6లో

సూర్య www.suryaa.com

PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల

# విల్లేజ్ క్లినిక్‌లకు స్థలాలు వెంటనే కేటాయించాలి: కలెక్టర్

సూర్యప్రతినిధి, బాపట్ల




జిల్లాలో ప్రతి సచివాలయ పరిధిలో ఏర్పాటు చేయనున్న విల్లేజ్ క్లినిక్‌లకు ప్రతిపాదించిన స్థలాలను వెంటనే వైద్య ఆరోగ్యశాఖకు అప్పగించి నిర్మాణ పనులు తక్షణమే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం నుంచి హైబ్రిడ్ విధానంలో తహసీల్దార్లు, ఆర్డీవోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో 30 ప్రాంతాల్లో ఇప్పటివరకు స్థలాలు ఖరారు కాకపోవడంతో పనులు ప్రారంభం కాలేదని కలెక్టర్ తెలిపారు. ఈ విషయంలో నిర్లక్ష్యంగా ఉన్న కొందరు తహసీల్దార్లపై అసహనం వ్యక్తం చేశారు. స్థలాలు కేటాయించని చోట్ల వెంటనే స్థలాలను గుర్తించి, వైద్యఆరోగ్యశాఖ, పంచాయతీరాజ్ శాఖల సమన్వయంతో పనులు ప్రారంభించాలని ఆదేశించారు. కొంతమంది తహసీల్దార్లతో కలెక్టర్ నేరుగా మాట్లాడారు. స్థలాలు చూపించకపోతే పూర్తి బాధ్యత తహసీల్దార్లదేనని కలెక్టర్ హెచ్చరించారు. పనులుప్రారంభమైన ప్రాంతాల్లో ప్రతివారం పనుల పురోగతికి సంబంధించిన ఫోటోలను అప్‌డేట్ చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ భావన, డీఆర్ఓ గంగాధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగొద్దు: ఎస్సై

యద్దనపూడి, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఎస్పీ ఉమామహేశ్వరరావు ఆదేశాల మేరకు యద్దనపూడి ఎస్సై రత్నకుమారి తన సిబ్బందితో కలిసి బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వాళ్ళని గుర్తించి వాళ్ళపై చర్యలు తీసుకుంటామని ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే సహించేది లేదని హెచ్చరించారు. మద్యం సేవించిన ప్రదేశాన్ని శుభ్రపరిచి అక్కడ పడి ఉన్న బాటిల్స్ సీసాలు ప్లాస్టిక్ తొలగించాలని అనంతరం సదరు ప్రాంతంలో ఎవరైనా మద్యం సేవించిన ఎడల చట్టపరమైన చర్యలు తీసుకుంటానని ఆమె హెచ్చరించారు. కార్యక్రమంలో యద్దనపూడి ఎస్సై రత్నకుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

## దేవాదాయశాఖ ఇఓగా దామా నాగేశ్వరరావు



ఇంకొల్లు, మేజర్‌న్యూస్: దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఇంకొల్లు గ్రూపు దేవాలయాలకు ఇన్‌చార్జి ఇ.ఓగా దామా నాగేశ్వరరావు బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇ.ఓ గా పని చేసిన మీనిశెట్టి శ్రీనివాసరావు ఉద్యోగ విరమణ చేయటంతో నాగేశ్వరరావుకు ఇంకొల్లు బాధ్యతలు అప్పగించారు. నాగేశ్వరరావు పర్చూరు మండలం చెరుకూరు గ్రూపు దేవాలయాలకు ఇ.ఓగా పని చేస్తూ ఇంకొల్లుకు అదనపు బాధ్యతలు చేపట్టారు.



## కారంచేడులో లూర్థుమాత మహోత్సవ వేడుకలు

కారంచేడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కారంచేడు గ్రామంలోని ప్రసిద్ధ లూర్థుమాత చర్చ్ నందు లూర్థుమాత మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం నుండి ఈ నెల 11వ తారీఖు వరకు జరిగే మహోత్సవాల కోసం లూర్థుమాత చర్చ్ ను అన్ని హంగులతో తీర్చిదిద్దారు ఫాదర్ గంటేల మరియదాసు మొదటిరోజు నవదిన ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి దైవ సందేశాన్ని అందించారు. క్రైస్తవులు పెద్ద ఎత్తున మహోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈనెల 11వ తారీఖు వరకు ప్రతిరోజు ప్రత్యేక ప్రార్థనలు ఉత్సవాలు జరుగుతాయని తెలిపారు.

## నేషనల్ ఏరోస్కేటింగ్‌లో అభిలాష్ ప్రతిభ



యద్దనపూడి, మేజర్‌న్యూస్: మార్టూరు వివేకానంద స్కూల్లో 8వ తరగతి చదువుతున్న పల్లె పోగు అభిలాష్ నేషనల్ ఏరోస్కేటింగ్ అండర్ 14 విభాగంలో ప్రతిభ కనబరిచాడు. మహారాష్ట్ర రాష్ట్రంలోని షిరిడిలో జరిగిన నేషనల్ ఏరోస్కేటింగ్ అండర్ 14 విభాగం లో మూడవ బహుమతి సాధించాడు. అభిలాష్ తండ్రి రవి పశుసంవర్ధక శాఖలో ఉద్యోగం చేస్తున్నాడు. చిన్ననాటి నుండే అభిలాష్ కి స్కేటింగ్ పట్ల ఆసక్తి ఉంది. అభిలాష్ మూడో బహుమతి సాధించటం పట్ల పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, యద్దనపూడి గ్రామస్తులు అభినందించారు.

## తహసీల్దార్ విజయభాస్కర్‌కు ఘన సన్మానం



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండల రెవెన్యూ తాసిల్దారుగా బాధ్యతలు చేపట్టిన విజయభాస్కర్ ను ఎర్రగొండపాలెం నియోజకవర్గం లోని ఉద్యోగ సంఘాల నాయకులు శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్క్ చార్జ్‌డ్ వైస్ ప్రెసిడెంట్ ఆలేటి నాగయ్య, ఆర్ అండ్ బి డివిజన్ అధ్యక్షుడు మండ్ల సుబ్బయ్య, ఆగుంటి అబ్రహం, కళావతి, రాముల నాయక్, ఎన్ఎస్పి వర్క్ చార్జ్‌డ్ ఉద్యోగుల అధ్యక్షుడు నాసరయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రుల గృహాలపై దాడులు అమానుషం



రేపల్లె , మేజర్‌న్యూస్: వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రులు అంబటి రాంబాబు జోగి రమేష్ విడుదల రజిని లపై దాడులు చేస్తూ వారి గృహాలకు నిప్పులు అంటించడం అమానుషమైన చర్యని వైయస్సార్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ డా. ఈవూరు గణేష, పార్టీ రాష్ట్ర కార్యదర్శి యార్లగడ్డ మదన్ మోహన్ మంగళవారం ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయాలలో విమర్శలు ప్రతి విమర్శలు సహజమని అంతేగాని వారి గృహాలు పైకి వెళ్లి మహిళలు ఉన్నారని కూడా చూడకుండా దాడులు చేసి నిప్పులు పెట్టడం ప్రాణాలతో చెలగాటమేనని ఆందోళన వ్యక్తం చేశారు మహిళా మాజీ మంత్రి అని చూడకుండా విడదల రజిని పై దాడులు చేయడానికి టిడిపి నాయకులు ఎగబడడం మహిళలను వేధించడమేనని ఆరోపించారు. పవిత్రమైన తిరుమల దేవస్థానం లడ్డు వ్యవహారం పై ఎక్కడ కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందోనని ఇలాంటి అల్లరి మూకల చేత విధ్వంసం సృష్టిస్తున్నారని అన్నారు అంబటి రాంబాబు ఇంటిపై ఒక సాక్షాత్తు ఎమ్మెల్యే ఆమె భర్త ఆమె అనుచరులు దాడులు చేసి నిప్పులు అంటించడం ఘోరమైన చర్యని ఇప్పటికైనా చేసిన తప్పులను క్షమించమని ఆ భగవంతున్ని కోరుకోవాలని ఇలాంటి దాడులను పునరావృతం కాకుండా చూడాలని కోరారు.

## వైసిపి నేతలపై స్టేషన్లో కేసు నమోదు: తూనుగుంట్ల



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ మంత్రులు అంబటి రాంబాబు,జోగి రమేష్ లు ఇటీవల చేసిన అనుచిత వ్యాఖ్యల పట్ల భట్టిప్రోలు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ సోమవారం సాయంత్రం భట్టిప్రోలు గ్రామములో వందలాది మంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో నిరసన ప్రదర్శన చేసి,స్థానిక పోలీసు స్టేషన్ నందు ఫిర్యాదు చేశామన్నారు. నిన్నటి రోజు రాత్రి అంబటి రాంబాబు,జోగి రమేష్ లపై భారత న్యాయ సంహిత లోని సెక్షన్స్ 196(1), 352, 351(2) ఆర్/వర్క్ 3(5) బి ఎన్ ఎస్,ప్రకారం బాధ్యతాయుతమైన ఉన్నతమైన పదవుల్లో ఉన్నటువంటి వ్యక్తుల పట్ల, వారి కుటుంబ సభ్యుల పట్ల బహిరంగ ప్రదేశంలో దుర్భాషలాడి, అనుచిత వ్యాఖ్యలు చేసిన సందర్భంగా కేసు నెం.19/2026 గా భట్టిప్రోలు సబ్ ఇన్స్పెక్టర్ యం. శివయ్య నమోదు చేసినట్లు సాయిబాబా తెలిపారు. అదేవిధంగా వేమూరు నియోజకవర్గంలో అంబటి రాంబాబు, జోగి రమేష్ లపై అమృతలూరు, కొల్లూరు,భట్టిప్రోలు పోలీస్ స్టేషన్లలో మూడు ఫిర్యాదులు చేయగా వారిరువురిపై పోలీసు అధికారులు కేసులు నమోదు చేసినట్లు సాయిబాబా తెలిపారు.

## రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ



పెద్దారవీడు, మేజర్‌న్యూస్: జిల్లాలో రెవెన్యూ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం పెద్ద ఎత్తున చర్యలు చేపట్టిందని జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు అన్నారు. మంగళవారం పెద్దారవీడు మండలం గొబ్బూరు గ్రామంలో రైతులకు జాయింట్ కలెక్టర్ పట్టాదార్ పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ రైతుల సంక్షేమ కోసం భూముల రీ సర్వే చేపట్టి కొత్త పాస్ పుస్తకాలను రైతులకు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధం చేసిందని ఆయన చెప్పారు. కొత్తగా ప్రభుత్వం పంపిణీ చేస్తున్న పాస్ పుస్తకాలపై క్యూ ఆర్ కోడ్‌ను ప్రభుత్వం ముద్రించిందని దీని ద్వారా భూమి వివరాలను రైతులు తెలుసుకోవచ్చునని ఆయన చెప్పారు. కొత్తగా పంపిణీ చేసిన పాస్ పుస్తకాలలో ఏమైనా పొరపాట్లు ఉంటే తిరిగి అర్జీలు అందజేసినచో వాటిని సరి చేయడానికి చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. ప్రభుత్వం రాజముద్రతో పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తుందని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి శివరామిరెడ్డి, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## స్కేటింగ్‌బాల్ నేషనల్ స్థాయి పతకాలు సాధించిన విద్యార్థులు

కొల్లూరు, మేజర్‌న్యూస్: మహారాష్ట్రలో జరిగిన ఏరో స్కేటింగ్ బాల్ నేషనల్ స్థాయి టోర్నమెంట్ లో బాపట్ల జిల్లా కొల్లూరు గ్రామంలోని ఫోర్ ఫ్రంట్ ఇంటర్నేషనల్ స్కూల్ కు చెందిన గరికా రిత్విక్,మునిపల్లి పునీత్ లు పతకాలు సాధించినట్లు స్కూల్ డైరెక్టర్ తెనాలి నవీన్ పాల్,ప్రిన్సిపాల్ అనిత కుమారి రాజన్ లు తెలిపారు. మంగళవారం ఫోర్ ఫ్రంట్ స్కూల్లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కొల్లూరు ఎస్సై పి.కోటేశ్వరరావు ఆ ఇరువురు విద్యార్థులను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్సై కోటేశ్వరరావు మాట్లాడుతూ చదువుతోపాటు విద్యార్థులకు క్రీడలపై ఆసక్తిపరచే విధంగా విద్యార్థులకు తల్లిదండ్రులు,స్కూల్ ఉపాధ్యాయులు సహకరిస్తే వారు మంచి స్థాయికి ఎదుగుతారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఫోర్ ఫ్రెంట్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ అనిత కుమారి రాజన్,తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



## భూ పరీక్ష కార్డుపై అవగాహన

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తాళ్లూరు, శివరాంపురం, బొద్దికూరపాడు గ్రామాల్లో మండల వ్యవసాయధికారి బి.ప్రసాద రావు ఆధ్వర్యంలో ఒంగోలు జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారి వి.వి. శేషమ్మ భూసార పరీక్షా ఫలితాల కార్డుపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయాధికారి వి.వి.శేషమ్మ మాట్లాడుతూ భూసార పరీక్ష ఫలితాల కార్డు, నేల ఆరోగ్యం గురించి వివరించి వీటి ఆధారంగా వివిధ పంటలలో ఎరువుల యాజమాన్యం, సేంద్రియ, జీవన ఎరువుల ప్రాముఖ్యత, వాటి వాడకం, పంట అవశేషాలను కాల్చడం వలన కలిగే నష్టాలు గురించి రైతులకు వివరించారు. మండల వ్యవసాయ అధికారి బి.ప్రసాద రావు, వ్యవసాయ పథకాలు, ఎ.పి. ఎఫ్.ఆర్ మొబైల్ యాప్ గురించి వివరించారు. దర్శి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త టి.వెంకటేశ్వరరెడ్డి, శాస్త్రవేత్త ప్రధాన పంటలలో చీడపీడల నివారణ గురించి వివరించారు. కార్యక్రమంలో టి.మానస, ఉప సర్పంచ్ పులి ప్రసాద రెడ్డి, పి.రమణారెడ్డి, గ్రామాల వి.ఎ.ఎలు, రైతులు పాల్గొన్నారు.

## చీరాలలో డ్రైన్, రోడ్డు పనులను మున్సిపల్ చైర్మన్ పరిశీలన



చీరాల, మేజర్‌న్యూస్: చీరాల మున్సిపాలిటీ పరిధిలోని 7వ, 26, 27, 31, 15వ వార్డుల్లో డ్రైన్ మరియు రోడ్డు పనులను మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సత్యానందం, శరత్, విజయ భాస్కర్ రెడ్డి, దాసరి రామకృష్ణ, మంగపతి, స్థానిక వార్డ్ నాయకులు, AE రవి కుమార్, మున్సిపల్ సిబ్బంది, కాంట్రాక్టర్, ప్రజలు పాల్గొన్నారు.



## పొగాకు బ్యారన్‌కు అగ్ని ప్రమాదం

### రూ.4లక్షల విలువ చేసి పొగాకు బూడిదపాలు

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పేర్నమిట్ట మాధవరాయని కుంట దగ్గర మంగళవారం వేకువ జామున కందుకూరి సుధాకర్, కందుకూరి మల్లికార్జునరావు లకు సంబంధించి పొగాకు బ్యారెన్‌కు అగ్ని ప్రమాదం సంభవించి సుమారు నాలుగు లక్షల రూపాయలు విలువ చేసి ఆస్తి నష్టం జరిగింది. కర్ర జారి మొద్దుగట్టంపై పడి ప్రమాదం సంభవించినది. ఈ సందర్భంగా పొగాకు అల్లిన కర్రలు, బ్యారెన్ టైర్లు, గొట్టాలు, రేకులు దగ్ధమైనవి. ఒంగోలు అగ్నిప్రమాదక సిబ్బంది వారు విచ్చేసి మంటలు వ్యాపించకుండా అదుపు చేశారు.

## వైకాపా మండల సమావేశం



పొన్నలూరు, మేజర్‌న్యూస్: పొన్నలూరులో మంగళవారం వైయస్సార్సీపి మండల స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి కొండేపి నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్సీపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈసారి పార్టీ కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తామన్నారు. అంతేకా కుండా ఈనెల 18 లోపు గ్రామ కమిటీల నిర్మాణం పూర్తి చేసి బూత్ కమిటీలను కూడా పట్టేష్టం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలస్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ



కొరిశపాడు మేజర్‌న్యూస్:మండలంలోని సోమవరప్పాడు గ్రామానికి చెందిన రైతులకు మంగళవారం మేదర మెట్లలోని సచివాలయ ప్రాంగణంలో తాసిల్దార్ సుబ్బారెడ్డి మరియు ఎంపీపీ సాదినేని ప్రసన్న కుమారిలు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సుబ్బారెడ్డి టిడిపి నాయకులు సాదినేని మస్తాన్రావు మేదరమెట్ల శ్రీనివాసరావు వీఆర్వోలు సుధాకర్ ఇందిరా పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

చీమకుర్తి, మేజర్‌న్యూస్:మండలంలోని రిమండలంలోని ఆర్.ఎల్.పురం విద్యుత్ సబ్ స్టేషన్ లో గల 11కెవి పెరల్ లైన్ నందు నూతన విద్యుత్ లైన్ వేయుచున్నారు. కావున 11కెవి పెరల్ ఫీడర్ లో ఉన్న ఆర్.ఎల్.పురం మరియు పులికొండ పరిశ్రమల వినియోగదారులకు విద్యుత్ సరఫరా లో బుధవారం ఉదయం 10.00నుండి సాయంత్రం 17.00 గంటల వరకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ, చీమకుర్తి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్. మోహనరావు ఒక ప్రకటనలో తెలిపారు.

# కేబుల్ దొంగలు అరెస్ట్

**రూ.4.5 లక్షల సొత్తు రికవరీ, సిబ్బందికి రివార్డులు**





బల్లికురవ, మేజర్‌న్యూస్:దుర్వ్యసనాలకు బానిసలు అయిన ఐదుగురు యువకులు కూటమి కట్టారు. ఈజీ మనీ సంపాదనే లక్ష్యం,తేలికపాటి దొంగతనాలే టార్గెట్. పగటిపూట రేక్కి ప్రాంతాలలో కేబుల్ వైర్లను, ఆగి పోయిన గ్రానైట్ కర్మగారాలలో విద్యుత్ ఉపకరణాలను చోరీలు చేయటం లక్ష్యంగా ఎంచుకున్నారు. ఉమ్మడి ప్రకాశం పల్నాడు బాపట్ల జిల్లాలలో తాము ఎంచుకున్న లక్ష్యాలను కొల్లగొట్టారు. ఈ కేటుగాళ్ల జల్సాలకు మంగళవారం ఖాకీలు లాటి దెబ్బ రుచి చూపించారు. బల్లికురవ బస్‌స్టేషన్ సమీపంలో ఐదుగురు ముద్దాయి లను అరెస్టు చేశారు. దర్శి డిఎస్పీ లక్ష్మీనారాయణ పర్యవేక్షణలో, సంతమాగులూరు సిఐ కాకుమాను వెంకటరావు పర్యవేక్షణలో, బల్లికురవ ఎస్ఐ నాగరాజు నేతృత్వంలో, మెరికలు లాంటి పోలీసు సిబ్బంది అన్ని ముద్దాయిలను చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి నాలుగు లక్షల 40 వేల విలువైన చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ముద్దాయిల వివరాలను సీఐ వెంకట్రావు వివరించారు. బాపట్ల మండలం పిన్నివారిపాలెం గ్రామానికి చెందిన కొమరగిరి ప్రసాద్(21),సంతమాగులూరు మండలం మిన్నెకల్లు గ్రామానికి చెందిన కాసిమల్ల శ్యాం బాబు(22), బాపట్ల పట్టణంలోని రామకృష్ణాపురంకు చెందిన ఈగ లక్ష్మీనారాయణ(21), కర్లపాలెం మండలం నందాయపాలెంకు చెందిన కల్లూరి ఏసోబు(20), కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెంకు చెందిన రావినూతల రాజశేఖర్(20) ఉన్నారు. వీరి వద్ద నుండి బల్లికురవ మండల పరిధిలో మూడు కేసులకు సంబంధించి 50 కేజీల రాగి వైరు, నరసరావుపేట పట్టణ పరిధిలో నమోదైన కేసులో 30 కేజీల రాగి వైరు, అద్దంకి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసులో 20 కేజీల రాగి వైరు, బాపట్ల రోరు పరిధిలో నమోదైన కేసులో రాగి వైర్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ముద్దాయిలను అదుపులోకి తీసుకునేందుకు సమయస్ఫూర్తితో వ్యవహరించిన పోలీసు సిబ్బంది నాగరాజు సునీల్ ప్రేమ నిధి ఏడుకొండలు హోంగార్డు రవికి సీఐ వెంకట్రావు రివార్డు అందజేశారు. ముద్దాయిలను అద్దంకి కోర్టుకు తరలించారు.

## తొలగించిన ఆర్టీసీ గ్యారేజ్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: ఆర్టీసీ డిపో గ్యారేజిలో అవుట్ సోర్సింగ్ క్రింద పనిచేస్తున్న కార్మికులను అక్రమంగా తొలగించారని వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జిల్లా కార్యదర్శి జి శ్రీనివాసులు డిమాండ్ చేశారు.మంగళవారం కార్మికులు ఆర్టీసీ డిపో అధికారులకు, తహశీల్ధార్ జయలక్ష్మి కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి జి శ్రీనివాసులు మాట్లాడుతూ కనిగిరి డిపోలో గత 10 సంవత్సరాల నుండి అవుట్ సోర్సింగ్ కార్మికులను (స్వీపింగ్, మాపింగ్, వాషింగ్) అక్రమంగా తొలగించడం వలన వారి కుటుంబాలు వీదిన పడ్డాయాన్నారు. డిపో అధికారులు,టెండర్ వేసిన కాంట్రాక్టర్‌తో కాకుండా బినామీ కాంట్రాక్టర్ తో కుమ్మక్కై అనేక యేండుగా పనిచేస్తున్న కార్మికుల పొట్ట కొట్టారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్యారేజ్‌లో తొలగించిన అవుట్ సోర్సింగ్ కార్మికులను పనిలోకి తీసుకోవాలని పనిలోకి తీసుకోకపోతే కార్మికులు పోరాటానికి సిద్ధం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ కనిగిరి మండల కన్వీనర్ పి నరేంద్ర అవుట్ సోర్సింగ్ కార్మికులు దేవదాసు, అడివయ్య, గురవయ్య, వేణుగోపాల్, ప్రసాద్, చెన్నారెడ్డి, ఇశ్రాయల్, రామయ్య, శాంతకుమారి, సాలమ్మ, శైలజ,అచ్చమ్మ, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## స్టేట్ ఫస్ట్ సాధించిన బిఆర్ ఆక్స్‌ఫర్డ్ స్కూల్ విద్యార్థి



కందుకూరు, మేజర్‌న్యూస్: విజయవాడ ఇందిరా గాంధీ ఫుట్ బాల్ స్టేడియంలో జరిగిన ఖేలో ఇండియా ఎన్.టి.పి.సి అమరావతి సిటీఓపెన్ ఆర్చరీ టోర్నమెంట్" అండర్-15 ఇండియన్ విభాగంలో ప్రకాశం జిల్లా తరపున పాల్గొన్న కందుకూరు బిఆర్ ఆక్సుర్డ్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న కే.వి. సారీష్ స్టేట్ ఫస్ట్ సాధించాడు.ఈ సందర్భంగా బి.ఆర్. ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ ఇలాంటి విజయాలు విద్యార్థులలో పట్టుదలను పెంచి ఉన్నత స్థానానికి చేరుకోవడానికి దోహదపడతాయన్నారు. డైరెక్టర్ బాల భాస్కరరావు మాట్లాడారు. స్టేట్ ఫస్ట్ సాధించిన సారీష్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్ బి.నరేంద్ర బాబు,పాఠశాల డీన్, ప్రిన్సిపాల్స్, తదితర ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు పుట్టవారిపాలెంలో కంటి వైద్య శిబిరం

సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని పుట్ట వారి పాలెం లో బుధవారం నాడు పెదకాకాని శంకర కంటి వైద్య కేంద్రం వారి సహకారంతో స్థానిక సర్పంచ్ సన్నె బోయిన గురుయాదవ్ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు గురు యాదవ్ తెలిపారు. మండల పరిధిలోని కంటి సమస్యలు ఉన్నవారు ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో పాల్గొని ఉచితంగా మందులతో పాటు కంటి శుక్లాల ఆపరేషన్ కూడా ఉచితంగా నిర్వహిస్తారని ఈ అవకాశాన్ని మండల ప్రజలు వినియోగించుకోవాలని గురుయాదవ్ కోరారు.




## ఆయుష్ వైద్య విధానంపై అవగాహన ఉండాలి

### - డాక్టర్ గద్దె ఏడుకొండలు-

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ఆశా కార్యకర్తలు ఆయుష్ వైద్యవిధానంపై అవగాహన కలిగి గ్రామాల్లో ప్రజలకు ఆయుష్ వైద్యవిధానం గురించి వివరించి ప్రస్తుతం వస్తున్న మధుమేహం వ్యాధి నివారణకు ఆశాకార్యకర్తలు కృషి చేయాలని ప్రభుత్వ ఆయుష్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గద్దె ఏడుకొండలు అన్నారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సమావేశహాలులో ఆశాకార్యకర్తలకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏడు కొండలు మాట్లాడుతూ గ్రామాల్లో ఎక్కువశాతం ప్రజలు మధుమేహవ్యాధికి గురవుతున్నారని మధుమేహవ్యాధి నియంత్రణకు అదేవిధంగా సాధారణ వ్యాధుల నివారణకు ఆయుష్ వైద్యవిధానం ఉపయోగపడుతున్నట్లు ప్రజలు ఆయుష్ వైద్యం ద్వారా ఆరోగ్యవంతంగా ఉంటారని ఆరోగ్య సంరక్షణకు ఆయుష్ గురించి ప్రజలకు అవగాహన కల్పించి ప్రతిఒక్కరు ఆరోగ్యవంతులుగా ఉండేలా ఆశాకార్యకర్తలు కృషిచేయాలని ఆయుష్ వైద్యవిధానంపై గ్రామాల్లో విస్తృత ప్రచారం చేపట్టాలని సూచించారు. ఈసందర్భంగా ఆయుష్ అవగాహన కరదీపికను ఆశా సిబ్బందికి అందజేశారు. వైద్యాధికారులు డాక్టర్ ఏడుకొండలు, డాక్టర్ మహేష్, డాక్టర్ మురళి, వైద్యసిబ్బంది, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## చిత్తడి నేలలను పరిరక్షించుకోవాలి



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రపంచ చిత్తడి నేలల ప్రపంచ దినోత్సవాన్ని ఫారెస్ట్ అధికారులు ఘనంగా నిర్వహించారు. సెక్షన్ ఆఫీసర్. ప్రభు కుమార్. మాట్లాడుతూ భూమికి చిత్తడి నేలలు ఒక వరమని, వాటిని పరిరక్షించుకోవాలని, లేకుంటే భవిష్యత్ అంధకారంగా తయారవుతుందని, చిత్తడి నేలలను పరిరక్షించుకోవాలని విద్యార్థులకు వివరించారు. చిత్తడి నేలల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటు పడాలన్నారు. కార్యక్రమంలో బీట్ ఆఫీసర్లు విశాఖ బాబు, కృష్ణవేణి, విద్యార్థులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, "GANGADHAR RAO DIVVE" (Old Name) My wife name MINNEKANTI ANITHA, resident of H No: 2-55, Nagarajupalli Village, Martur Mandal, Bapatla District, PIN:523301, Andhra Pradesh, India. I have Changed my name as "GANGADHARA RAO DIVVE" (New Name) My wife name MINNEKANTI ANITHA, Hereafter my name is known as "GANGADHARA RAO DIVVE" (New Name) My wife name MINNEKANTI ANITHA,

**ONGOLE MUNICIPAL CORPORATION**

E-Procurement Tender Notice No. - 1659 to 1716/2025-26, Dt. 03-02-2026

| | | 1659 to 1667/2025-26 | 1668 to 1716 / 2025-26 |
|---|---|---|---|
| 1. | Number of Works | 9 | 50 |
| 2. | Total value of works | Rs. 101.30 Lakhs | Rs. 575.35 Lakhs |
| 3. | Download Start Time | 04.02.2026 @ 5.00 PM | 05.02.2026 @ 5.00 PM |
| 4. | Download End Time | 07.02.2026 @ 5.00 PM | 12.02.2026 @ 5.00 PM |

For Details "www.apeprocurement.gov.in, Ph. : 98499 06600

Executive Engineer,
Ongole Municipal Corporation.

సూర్య www.suryaa.com

PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల



## పాఠశాలలు తనిఖీ చేసిన ఎంఈఓ

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మంగళవారం మండలం లోని అరివేముల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలను ఎంఇఓ జె.ప్రసాదరావు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హైస్కూలులో పదవ తరగతి విద్యార్థుల వందరోజుల ప్రణాళికకు సంభందించి పురోగతిని పరిశీలించారు. అనంతరం ఎంఇఓ పదవ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించడానికి విద్యార్థులను తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించి పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. అనంతరం స్థానిక ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసి రికార్డులు పరిశీలించి విద్యార్థుల విద్యాభ్యాసం గురించి ఎంఇఓ అడిగి తెలుసుకున్నారు.

# టిడిపిలో కార్యకర్తే బాస్: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: టిడిపి పార్టీకి ప్రజలకు మధ్య వారధి కార్యకర్తలేనని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు తెలియజేస్తూ సంక్షేమ ఫలాలు అందించాల్సిన బాధ్యత కార్యకర్తలు దేనని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ లక్ష్యాలు, పార్టీ సిద్ధాంతాలు, రాజకీయ పరిణామాలపై టిడిపి కుటుంబ సభ్యులకు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ శిక్షణ ఇచ్చారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన 2 బ్యాచ్‌ల టిడిపి శ్రేణులకు వర్క్‌షాప్‌లో భాగంగా విధులు, బాధ్యతలు, కేడర్ మేనేజ్‌మెంట్ అంశాలపై సవివరమైన అవగాహనను దర్శి డాక్టర్ లక్ష్మీ కల్పించారు. పార్టీ వ్యవస్థలో ప్రతి నాయకుడు, కార్యకర్త తనకిచ్చిన బాధ్యతను స్పష్టంగా తెలుసుకొని, ప్రజాసేవలో సమర్థంగా నిర్వహించాల్సిన అవసరాన్ని ఈ వర్క్‌షాప్‌లో వివరించారు. పార్టీ బలోపేతానికి కేడర్ కీలకమని, వారి సమస్యలను గుర్తించి పరిష్కరించడం, వారికి సరైన





దిశానిర్దేశం ఇవ్వడం నాయకుల ప్రధాన బాధ్యతగా పేర్కొన్నారు. కేడర్‌లో సమన్వయం, క్రమశిక్షణ, ఐక్యత పెంపొందించడంలో కేడర్ మేనేజ్‌మెంట్ కీలక పాత్ర పోషిస్తుందని గొట్టిపాటి లక్ష్మీఅన్నారు. అలాగే, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్థంగా తీసుకెళ్లడం, ప్రభుత్వ విధానాలు--అభివృద్ధి కార్యక్రమాలను కేడర్ ద్వారా గ్రామ స్థాయి వరకు చేర్చడం, ప్రజలతో నిరంతర సంబంధం కొనసాగించడం వంటి బాధ్యతలపై స్పష్టతనిచ్చారు. ప్రతి కార్యకర్త పార్టీకి ప్రతినిధిగా వ్యవహరించాలనే భావనను బలంగా ప్రతిపాదించారు. ఈ వర్క్‌షాప్ ద్వారా నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుతమైన వ్యవహారం, కేడర్‌ను ప్రోత్సహించే విధానం వంటి అంశాలపై విలువైన సూచనలు అందడం పార్టీ భవిష్యత్తుకు మరింత బలాన్ని చేకూరుస్తుందని శిక్షణ పొందిన టిడిపి శ్రేణులు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీని అభినందించారు.

## పవన్‌కళ్యాణ్‌ను విమర్శిస్తే ఊరుకోం: జనసేన నేతలు

సూర్యప్రతినిధి, మార్కాపురం

మార్కాపురం జిల్లా కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్, జనసేన పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ సాదిక్ తన కార్యాలయం నందు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సయ్యద్ సాదిక్ మాట్లాడుతూ జనసేన పార్టీ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ని, జనసేన నాయకులు పై విమర్శించిన ఎర్రగొండపాలెం వైసిపి ఎమ్మెల్యే తాడిపర్తి చంద్రశేఖర్‌పై తీవ్రంగా మండిపడ్డారు. ఈ సందర్భంగా సాదిక్ మాట్లాడుతూ వైసిపి ఎమ్మెల్యే చంద్రశేఖర్ పని పాట లేకుండా మీడియా ముందు కాలయాపన చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. ఎమ్మెల్యేగా మీరు మీ నియోజకవర్గ ప్రజల సమస్యల గురించి ఏనాడైనా అసెంబ్లీలో మాట్లాడారా అని ప్రశ్నించారు. ప్రజా సమస్యలను మాట్లాడకుండా కేవలం జగన్మోహన్ రెడ్డి భజన మాత్రమే చేస్తూ తప్పుడు విధానాలను ఎంచుకొని ప్రవర్తిస్తున్నారని



వ్యాఖ్యానించారు. జనసేన పార్టీ మీద పవన్ కళ్యాణ్ మీద అధికార పార్టీ మీద విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. గతంలో కూడా మీరు జనసేన పార్టీ మీద ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌పై మాట్లాడడం జరిగింది అప్పుడు కూడా స్పష్టంగా పద్ధతి కాదని చెప్పడం జరిగిందన్నారు. మీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం మీకే కాదు మాకు కూడా వస్తుంది ఆ విధంగా మేము మా ట్లాడితే ఈ ప్రాంతంలో తిరగలేరని గుర్తుంచుకోవాల న్నా రు. కార్యక్రమంలో జనసేన నాయకులు బి.కొండల్ ప్రజా పతి , డి.కాశిం, దుమ్మని చందు, షేక్ హుస్సేన్ పాల్గొన్నారు.

## దగ్గుపాటి వెంకటేశ్వరరావుకు ఘన సన్మానం

ఒంగోలు, మేజర్‌న్యూస్: మంగళవారం సాయంత్రం మాజీ మంత్రి సీనియర్ రాజకీయ నాయకులు డాక్టర్ దగ్గుపాటి వెంకటేశ్వరరావు ఒంగోలు చెన్నకేశవ స్వామి లేఔట్‌లోని ప్రముఖ వ్యాపారవేత్త మండవ మురళీకృష్ణ నివాసానికి తేనేటి విందుకు విచ్చేశారు. ఈ సందర్భంగా మండవ మురళీకృష్ణ కుటుంబ సభ్యులు దగ్గుపాటి వెంకటేశ్వరరావు సన్నిహితులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈ రోజున నా పరిచయస్తులు అందరిని కలుసుకోవటం చాలా సంతోషంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన మండవ మురళీకృష్ణని అభినందించారు. ఈ సం దర్భంగా తమ నివాసానికి విచ్చేసిన డాక్టర్ వెంకటే శ్వరరావుని మండవ మురళీకృష్ణ కుటుంబ సభ్యులు ఆయ న ఆత్మీయులు



సాలువులతో జ్ఞాపికలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో శేషయ్య, బాలిన రామ సుబ్బారావు, ఈదర మోహన్, ఉప్పుగుండూరు నాగేశ్వరరావు, మండవ సుబ్బారావు, ఏం.వివేకానంద, గట్టినేని అయ్యన్న, ఆలా హనుమంతరావు, పాటిబండ్ల వెంకటేశ్వర్లు, రావుల పద్మజ, సంబూరి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## భూహక్కు పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది: ఎమ్మెల్యే

చుండూరు,మేజర్‌న్యూస్: చుండూరు మండలం పెనుగుదురుపాడు గ్రామంలో అర్హులైన రైతులకు రాజముద్రతో కూడిన భూమి యజమాన్యపు హక్కు పత్రాలు మరియు పట్టాదారు పాసుపుస్తకాలను ఎమ్మెల్యే ఆనందబాబు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జరిగిన సభలో.ఆయన మాట్లాడుతూ"మీ భూమిమీ హక్కు"అనే నినాదంతో ప్రభుత్వం పూర్తి పారదర్శకతతో, ఎలాంటి వ్యక్తిగత ఫోటోలు లేకుండా కేవలం రాజముద్రతోనే ఈ పాసుపుస్తకాలను అందజేయడం జరుగుతున్నది అన్నారు.భూమి యజమాన్యపు చట్టబద్ధ హక్కులు రైతులకు అందడం ద్వారా వారి ఆర్థిక భద్రత మరింత బలపడుతుందని తెలిపారు.రైతుల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు. భూమి యజమాన్యపు హక్కు పత్రం, పట్టాదారు పాసుపుస్తకం,రైతు భూమికి చట్టబద్ధ రక్షణ,రైతుల, రైతుకూలీల క్షేమమే ప్రభుత్వ లక్ష్య మనీ,వ్యవసాయానికి భరోసా గ్రామీణాభివృద్ధికి బాట వేయటం జరుగుతుందన్నారు.అనంతరం యద్లపల్లి గ్రామంలోని పీఎం శ్రీ పాఠశాల,శ్రీ ఆలపాటి



వెంకటరామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్మించిన "శ్రీ రావి సునీల్ దత్తు స్మారక కళావేదిక" ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఆనంద బాబు ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి వర్యులు, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ హాజరై సభను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సాంస్కృతిక మరియు కళాత్మక ప్రతిభను ప్రద ర్శించేందుకు ఈ కళావేదిక ఎంతో ఉపయోగ పడుతుంద న్నారు. కార్యక్రమంలో చుండూరు మండల పరిధిలోని తెలుగు దేశం పార్టీ నాయకులు,కూటమి నాయకులు పాల్గొన్నారు.

## 70 మంది విద్యార్థులకు కళ్లద్దాలు పంపిణీ

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: దోర్నాల ప్రభుత్వవైద్యశాల నందు జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా 70మంది, విద్యార్థులకు కంటి డాక్టర్ కవిత ఉచితంగా స్క్రీనింగ్ పరీక్షలు చేసి కళ్లద్దాలు మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోదోర్నాల ప్రభుత్వ వైద్యశాల సూపరిటెండెంట్ డాక్టర్.వి.నాగమల్లేశ్వరి మాట్లాడుతూ జాతి ఆంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా దోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 70 మంది విద్యార్థిని, విద్యార్థులకు కంటి పరీక్షలు చేసి70 మంది విద్యార్థిని విద్యార్థులకుకళ్ల అద్దాలను పంపించేశామన్నారు. విద్యార్థిని విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకుసూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతేమంచిమార్కులు సాధించవచ్చు న్నారు. ఈ కార్యక్రమంలో కంటి డాక్టర్ కవిత,ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు ఎస్.అనసూయ దేవి, ఉపాధ్యాయులు వి.నాగమూర్తి,టి వెంకట శివ, కే.కిరణ్ కుమార్, డి.పోలయ్య, కే.అపులయ్య, జి.విజయ మాణిక్యం, కే.మహి దేవి, కె.రమాదేవి. రాము నాయక్, విద్యార్థిని విద్యార్థులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యార్థినులకు కళ్లద్దాలు పంపిణీ

సూర్యప్రతినిధి, బాపట్ల

జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో బాపట్ల జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో కంటి సమస్యలతో బాధప డుతున్న 2,974 మంది విద్యార్థులకు ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ తెలిపారు. మంగళవారం బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కంటి సమస్య లతో బాధప డుతున్న విద్యార్థినులకు కలెక్టర్ కళ్లద్దాలు పం పిణీ చేశారు. విద్యార్థుల ఆరోగ్యం మెరుగుపడితేనే వారి విద్యాభివృద్ధి




సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. జిల్లా వైద్యాధికారి విజయమ్మ, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి రత్నమోహన్‌తో పాటు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ అధికారులతో సమీక్షా సమావేశం

వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: వేమూరు నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న జాతీయ ఉపాధి హామీ పథకం పనులు మరియు బి టి రోడ్ల నిర్మాణ పనుల పురోగతి నియోజకవర్గ పరిధిలోని అధికారులతో సమీక్ష సమావేశం జరిగింది.ఈ సమావేశానికి వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు అధ్యక్షత వహించారు.సమావేశంలో వేమూరు నియోజకవర్గ పరిలోని పంచాయతీరాజ్ డిఇ లు,ఎంపీడీవోలు,పి ఆర్ ఏ ఈలుప పీ ఓ లుసంబంధిత శాఖల మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం సిబ్బంది అదనంగా క్రింది స్థాయి అధికారులు పాల్గొన్నారు.మండలాల వారీగా ఇప్పటికే చేపట్టిన పనుల పురోగతి వివరాలతో కూడిన నివేదికలను అధికారులు ఎమ్మెల్యేకు అందించారు.ఈ సందర్భంగా ఆనంద బాబుబ పనులు నాణ్యతతో, గడువులోగా పూర్తి



చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. భౌతికంగా పూర్తయిన పనులకు సంబంధించిన బిల్లులను తక్షణమే ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేసి కార్మికులకు,కాంట్రాక్టర్లకు చెల్లింపులు ఆలస్యం కాకుండా చూడాలని సూచించారు. గ్రామీణ అభివృద్ధి పనులు ప్రజలకు నేరుగా ఉపయోగపడేలా సమన్వయంతో పనిచేయాలని ఆయన తెలిపారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన మేయర్



ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత మంగళవారం నగరంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ముందుగా రూ.60లక్షలు వ్యయంతో జిల్లా పరిషత్ కార్యాలయం బయట జరుగుతున్న భారీ డ్రెయినేజీ నిర్మాణ పనులను పరిశీలించారు. తరువాత రామ్‌నగర్ పదో లైన్ నుంచి దత్తాత్రేయ కాలనీ, అరవకాలనీ, బాలాజీ నగర్ ప్రాంతాలకు ఏర్పాటు చేస్తున్న తాగునీటి పైప్‌లైన్ ఇంటర్ కనెక్షన్ పనులను పరిశీలించారు. అనంతరం 39వ డివిజన్ ప్రగతి నగర్ నగర్ నుందు డిస్ట్రిక్ మినరల్ ఫండ్ గ్రాంటు నిధులతో జరుగుతున్న సిమెంటు రోడ్డు, కాల్వ నిర్మాణ పనులను పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఈసందర్భంగా మేయర్ అధికారులను ఆదేశించారు. మేయర్ వెంట కార్పొరేషన్ ఇంజినీర్ ఏసయ్య, ట్యాప్ ఇన్స్‌పెక్టర్ కె.నర సింహారావు, కాంట్రాక్టర్ వెంకట్రామిరెడ్డి ఉన్నారు.

# సాగని యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే

## ప్రజల సహకారం కోరిన కమిషనర్



గిద్దలూరు, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే మార్కాపురం జిల్లా గిద్దలూరు మున్సిపాలిటీలో పలు కారణాల వల్ల ఆశించిన వేగంతో ముందుకు సాగడం లేదు. ఈ సర్వే ద్వారా ప్రతి కుటుంబానికి సంబంధించిన సభ్యుల వివరాలు, ఉపాధి, నివాస స్థితి, ప్రభుత్వ పథకాలకు అర్హత వంటి సమగ్ర సమాచారాన్ని యాప్‌లో నమోదు చేసి ఒకే డేటాబేస్‌లో పొందుపరచడం ప్రభుత్వ లక్ష్యం. అయితే, ప్రస్తుత సర్వే ప్రక్రియలో ఓటీపీ సాంకేతిక సమస్యలు, సర్వే సమయంలో ఇంటివారు అందుబాటులో లేకపోవడం, ఒక్కో ఇంటి వద్ద పూర్తి వివరాలు నమోదు చేయడానికి గంటల తరబడి సమయం పట్టడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. అదే విధంగా రెవెన్యూ ఉద్యోగులు సర్వేతో పాటు ఇతర రెవెన్యూ విధులు కూడా నిర్వర్తించాల్సి రావడంతో తీవ్ర పనిభారం పెరిగిందని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అన్ని కారణాల వల్ల సర్వే పురోగతి మందకొడిగా కొనసాగుతోంది. అనుకున్న స్థాయిలో సర్వే ముందుకు వెళ్లడం లేదు. మంగళ వారం మున్సిపాలిటీ పరిధిలో వివిధ వార్డులలో సచివాలయం ఉద్యోగస్తులు నిర్వహిస్తున్న సర్వేను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ రమణ బాబు, సర్వే ప్రాధాన్యతను ఉద్యోగులకు, ప్రజలకు వివరించారు. ఇప్పటివరకు మున్సిపాలిటీలోని 12, 943కుటుంబాలకు గాను కేవలం1,893 కుటుంబాల సర్వేమాత్రమే పూర్తయ్యిందని సుమారు 14.6% మాత్రమే వెల్లడించారు. ప్రతిఉద్యోగి సర్వేకు ఇంటికి వెళ్ళినప్పుడు సర్వే ప్రాముఖ్యత గురించి ముందుగా తెలియజేయాలి. ప్రజలంతా సర్వేకు సహకరించి తప్పనిసరిగా తమ కుటుంబ వివరాలు నమోదు చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# వీధిలైట్లు లేక తీవ్ర ఇబ్బందులు



బల్లికురవ, మేజర్‌న్యూస్: లైట్లు లేకపోవడంతో రాత్రిపూట కాలనీలు అంధకారంలో మునిగిపోతున్నాయి. దీనివల్ల పాదచారులకు, మహిళలకు అభద్రతాభావం ఏర్పడుతోంది. మండలం లోని నక్కబొక్కలపాడు గ్రామం అసిస్ట్ కాలనీ మెదటి లైన్‌లో సుమారుగా నెల నుంచి వీధి దీపాలు వెలగటం లేదు.వీధిలైట్లు లేక పాములు, విషసర్పాల సంచారంతో అక్కడ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. వీధిలైట్లు చెడిపోయినా, అధికారులు పట్టించుకోవడం లేదని, బ్లీచింగ్ పౌడర్ కూడా చల్లడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. సచివాలయాల్లో పంచాయతీ కార్యదర్శి, ఎనర్జీ అసిస్టెంట్లకు బాధ్యతలు అప్పగించినా, నిర్లక్ష్యంతో ఎల్ఈడీ లైట్ల నిర్వహణ సరిగ్గా జరగడం లేదు. ఇప్పటికైన పై అధికారులు స్పందించి వీధి లైట్లు వెలిగేలా చూడాలని కాలనీ నివాసులు కోరుకుంటున్నారు.


# అంధత్వ నివారణకు ప్రభుత్వం ప్రత్యేక కృషి

## ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ మహేష్



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: విద్యార్థుల్లో అంధత్వ నివారణకు దృష్టిలోపం నియంత్రణకు ప్రభుత్వం ప్రత్యేకశ్రద్ధ తీసుకుని కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలు పంపిణీ చేస్తున్నట్లు ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ మహేష్ అన్నారు. మంగళవారం సిఎస్ పురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ అంధత్వ దృష్టిలోపం నియంత్రణ కార్యక్రమం కింద విద్యార్థులకు డిసెంబర్ నెలలో నిర్వహించిన కంటి వైద్యపరీక్షల్లో అవసరమైన విద్యార్థులకు ప్రభుత్వం కంటి అద్దాలు అందజేశారు. మంగళవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ మహేష్,పంచాయతీ ఉపసర్పంచ్ పాములపాటి నరసయ్య విద్యార్థులకు ప్రధానోపాధ్యాయురాలు షేక్ ఖాదరున్నిసాబేగం అధ్వర్యంలో అందజేశారు. ఈ పాఠశాల సిబ్బంది, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# నారాయణస్వామి దేవస్థాన ముఖద్వార నిర్మాణదాతకు అభినందన



సిఎస్‌పురం, మేజర్ న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీనారాయణ స్వామి దేవస్థానం వచ్చు భక్తులకు పామూరు సిఎస్‌పురం మధ్యలో జాతీయ రహదారిలో దేవస్థానం ముఖద్వారం నిర్మించడానికి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి సూచనల మేరకు నమూనా,నిర్మాణం అంచనా వేశారు. దేవస్థానం ముఖద్వారం నిర్మాణానికి ఉదయగిరి ప్రాంతానికి చెంది నల్గొండ జిల్లా నకిరేకల్ గ్రామంలో స్థిరపడిన వేమారపు వెంకటసుబ్బయ్య జ్ఞాపకార్థం కుమారుడు వేమారపు నరసింహులు స్వంతఖర్చుతో ముఖద్వారం నిర్మాణం చేపడతానని ఇఓ శ్రీగిరిరాజ నరసింహబాబుకు తెలపడంతో దాతలు వేమారపు నరసింహులును ఇఓ నరసింహబాబు నారాయణస్వామి శేషవస్త్రంతో సత్కరించి ప్రసాదాలు అందజేసి దేవస్థానం తరపున ప్రత్యేక అభినందన శుభా కాంక్షలు తెలిపారు.

# గంజాయి రవాణాపై ఉక్కుపాదం

## లారీ యూనియన్ కార్యాలయం వద్ద పోలీసులు ప్రత్యేక అవగాహన



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాను గంజాయి రహితంగా తీర్చిదిద్దే లక్ష్యంతో పోలీసుశాఖ ముమ్మర చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా మంగళవారం ఒంగోలు పట్టణంలోని లారీ యూనియన్ కార్యాలయం వద్ద గంజాయి వినియోగం, అక్రమ రవాణాపై లారీ యజమానులు, డ్రైవర్లకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. టాస్క్ ఫోర్స్ ఇన్చార్జి సీఐ సుధాకర్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మహబూబ్ బాషా, ఈగల్ టీం హెడ్ కానిస్టేబుల్ ముస్తఫా స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టాస్క్‌ఫోర్స్ పోలీసు సిబ్బంది మాట్లాడుతూ ప్రయాణాల్లో అపరిచిత వ్యక్తులను గానీ, వారి లగేజీని గానీ లారీల్లోకి ఎక్కించుకోవద్దన్నారు. ఒకవేళ వారి వద్ద గంజాయి ఉంటే, తెలియక ఎక్కించుకున్నా సరే చట్టప్రకారం డ్రైవర్లు కూడా శిక్షార్హులవుతారు. లారీ యజమానులు తమ వద్ద పనిచేసే డ్రైవర్ల పూర్వాపరాలను పరిశీలించి, నమ్మకస్తులైన వారిని మాత్రమే నియమించుకోవాలన్నారు. జిల్లాలో గంజాయి అక్రమ రవాణా గురించి ఎటువంటి సమాచారం ఉన్నా వెంటనే పోలీసులు టోల్ ఫ్రీ నంబర్-1972 డయల్-112 పోలీస్ వాట్సాప్ నంబర్ - 9121102266. సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో లారీ యూనియన్ తరపున ప్రెసిడెంట్ కల్లూరి అంజిబాబు, సెక్రెటరీ కొమ్మూరి ప్రసాద్, ట్రెజరర్ వేమూరి శ్రీనివాసులు, నాదారి నాగరాజు, పెద్ద సంఖ్యలో డ్రైవర్లు, కార్మికులు హాజరయ్యారు.

# గ్రూప్-1,2 ఫలితాల్లో పోలీసులు అద్భుత ప్రతిభ

## ఉత్తీర్ణత సాధించిన సిబ్బందిని అభినందించిన ఎస్పీ హర్షవర్ధన్‌రాజు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రకాశం జిల్లా పోలీస్ శాఖలో ఎఆర్ హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న హుస్సేన్ కుమార్తె రిజ్వానా ఏపిపిఎస్‌సి గ్రూప్-1 ఫలితాలలో డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డిఎస్పీ)గా ఎంపిక కావడం గర్వకారణమని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు తెలిపారు.అదేవిధంగా ఫలితాలలో స్పెషల్ పార్టీ విభాగంలో విధులు నిర్వహిస్తున్న ముగ్గురు కానిస్టేబుళ్లు కె.అశోక్‌రెడ్డి డిప్యూటీ తహసీల్దార్‌గా, కె.వెంకటేశ్వర్లు, కె.సూర్యతేజలు ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్లుగా ఎంపిక కావడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ప్రకాశం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఎస్పీకి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపి బహుమతిలు అందజేశారు. పట్టుదల, క్రమశిక్షణ, కఠోర కృషితో భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. దృఢ సంకల్పం, సరైన ప్రణాళిక, సమయ పాలనతో పాటు నిరంతర అధ్యయనం ద్వారా జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించ వచ్చన్నారు. పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడంలో ముఖ్యపాత్ర పోషించిన తల్లిదండ్రులను జిల్లాఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. పోలీస్ శాఖలో పనిచేస్తున్న సిబ్బంది తమ పిల్లలకు క్రమశిక్షణ, నైతిక విలువలు, సరైన మార్గదర్శనం అందిస్తూ చదువులో ప్రోత్సహించాలని సూచించారు. అలా చేస్తే వారు ఉన్నతస్థాయికి చేరుకోవడమే కాకుండా సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని తెలిపారు. ఎస్పీ సీఐ శ్రీనివాసరావు, ఆర్ఐలు రమణారెడ్డి, సీతారామరెడ్డి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# 13న కొండేపిలోకి వైఎస్ షర్మిల ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర: శ్రీపతి

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర రచ్చబండ కార్యక్రమం కొండేపి నియోజకవర్గంలో ఈనెల 13వ తేదీ ఉదయం జరుపుతామని కొండేపి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీపతి సతీష్ ఒక ప్రకటనలో తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం తెచ్చి ఈ20 సంవత్సరాలు పేదలని ఆదుకుందని మన్రేగా చట్టం మీద పేద ప్రజలందరూ చేతి నిండా పని దొరికి కడుపునిండా అన్నం తిన్నారని, ఈ బీజేపీ ప్రభుత్వం ఆ చట్టాన్ని మార్చి గ్రామ్ జీ చట్టాన్ని తెచ్చి పేదల కడుపులు కొడుతుందని ఈ చట్టాన్ని సమర్థవంతంగా వ్యతిరేకిస్తామని మన్రేగా చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని రచ్చబండ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని, వైయస్ షర్మిల రెడ్డి చేపట్టిన యాత్రకు వామపక్ష నాయకులు ప్రజాస్వామ్యాన్ని కాపాడే మానవతావాదులు బడుగు బలహీన వర్గాల కుల సంఘ నాయకులను రావాలని పిలుపునిచ్చారు. నెల్లూరు నుండి ఈ యాత్ర ప్రకాశం జిల్లాలోకి ప్రవేశిస్తుందని కార్యక్రమం టంగుటూరు సింగరాయకొండ మండలాల్లో ఏ గ్రామంలో పెట్టాలో స్థల పరిశీలన జరుగుతుందని, మూడు నాలుగు రోజుల్లో పూర్తి వివరాలు రాష్ట్ర జిల్లా కాంగ్రెస్ నాయకులతో కలిసి వెల్లడిస్తామని సతీష్ తెలిపారు.



సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల



## అతిపెద్ద పర్యాటక కేంద్రంగా బాపట్ల

**మొదటి పేజీ తరువాయి** సెప్టెంబర్‌లోగా అభివృద్ధి పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని వర్ణించారు. పార్కు, అంతర్గత రహదారుల నిర్మాణం, దుకాణాలు, పర్యాటకులను అలరించే వివిధ నిర్మాణాల గురించి ఆయన తెలిపారు. బయో ఫ్లాగ్ టెక్నాలజీతో చేపట్టిన రొయ్యల సాగు యూనిట్ ను కలెక్టర్, సింగపూర్ అధికారుల బృందం పరిశీలించింది. అడవి పంచాయతీలో సురేష్ అనే ఆక్వా రైతు 5 ఎకరాలలో ప్రారంభించిన రొయ్యల సాగు పరిశ్రమను బృందం పరిశీలించింది. పర్యావరణానికి ఎలాంటి హాని లేని బయో ఫ్లాగ్ టెక్నాలజీతో నూట ఇరవై మిలియన్ రొయ్య పిల్లల ఉత్పత్తి ఒకేసారి చేపట్టడం అభినందనీయమని దక్షిణాసియా మిడ్డిల్ ఈస్ట్ అండ్ ఆఫ్రికా, సింగపూర్ మినిస్ట్రీ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ సీనియర్ డైరెక్టర్ డాక్టర్ ఫ్రాన్సిస్ చాంగ్ తెలిపారు. సదరు రైతు సురేష్ తో సింగపూర్ అధికారులు మాట్లాడారు. ఈ సాగు వల్ల లాభనష్టాలను అడిగి తెలుసుకున్నారు. పర్యావరణ పరిరక్షణ, అధిక దిగుబడులు వచ్చే నూతన విధానంలో ప్రభుత్వం సహాయంపై ఆరా తీశారు. ఇక్కడ ఉత్పత్తి చేసే రొయ్య పిల్లలను వివిధ ప్రాంతాలకు విక్రయించడం, తదుపరి రొయ్య సాగుతో ఆదాయ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఏడాదికి ఐదుసార్లు పంట చేతికి వస్తుందని, ప్రభుత్వం సహాయంతోనే ఈ సాగు చేస్తున్నానని రైతు వివరించారు. స్థానిక ప్రజలు రొయ్యల వినియోగం తక్కువగానే ఉంటుందని కలెక్టర్‌కు విన్నవించారు. పర్యటనలో సింగపూర్ ఎకానమిక్ కన్సల్టెంట్ ప్రైస్ సీఈవో చూతోక హిమ్, సింగపూర్ కోపరేషన్ ఎంటర్ ప్రైజ్ డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ త్యాలైన్ చీవో, సింగపూర్ సస్టైనబిలిటీ స్టాటజిక్ ప్రాజెక్ట్ సీనియర్ మేనేజర్ నిషశర్థ, రాష్ట్ర ఆర్థిక ఘనంగా శాఖ డైరెక్టర్ బి.గోపాల్, ఆర్‌డిఓ పి.గ్లోరియా, మత్స్య శాఖ జెడి శ్రీనివాస్ నాయక్, డిడి గాలి దేముడు, తదితరులు ఉన్నారు.

## రామాయపట్నం పోర్టుకు సింగపూర్ అధికారులు







**మొదటి పేజీ తరువాయి** వ్యక్తం చేస్తోంది. కాగా సింగపూర్ బృందానికి ఈ వివరాలను తెలియజేసిన వారిలో జిల్లా రెవెన్యూ అధికారి బి.చినఓబులేసు, కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజశేఖర్, ఏపీ మారిటైం బోర్డు ఈఈ శివరాం, పోర్టు టెక్నికల్ డైరెక్టర్ సుధాకర్‌రావు, ఇతర అధికారులు ఉన్నారు.

# యువకుడి హత్యకు ప్రేమ వివాదమే కారణం

**యువతితో ప్రేమ విషయంలో తలెత్తిన గొడవ – ఆర్‌ఓబీ కింద యువకుడి దారుణహత్య**

**మద్యం తాగి బీరు బాటిల్, కత్తి, సిమెంట్ రాయితో దాడి – షేక్ గౌస్ ఈసూబు సహా ఐదుగురు నిందితుల అరెస్ట్**

**కేసు వివరాలు వెల్లడించిన చీరాల డీఎస్పీ మొయిన్**





చీరాల, మేజర్‌న్యూస్: చీరాలలో చోటుచేసుకున్న ప్రేమ వివాదం చివరకు ఓ యువకుడి దారుణ హత్యకు దారి తీసింది. ఒకే యువతిని ఇద్దరు యువకులు ప్రేమించడంతో పాటు, ఆ విషయం బయటపడటంతో తలెత్తిన గొడవే ఈ అమానుష ఘటనకు కారణమైంది. గత నెల 27న రాత్రి చీరాల వన్‌టౌన్ పరిధిలోని హరిప్రసాద్‌నగర్ ఆర్‌ఓబీ కింద జరిగిన ఈ ఘటన స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టించింది. ఈ హత్య కేసులో మృతుని సోదరుడు కొండే హేమంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు, ప్రధాన నిందితుడు షేక్ గౌస్ ఈసూబుతో పాటు ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు చీరాల డీఎస్పీ మొయిన్ తెలిపారు. ఈ వివరాలను వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. కారంచేడు మండలం స్వర్ణ గ్రామం, శివాలయం వీధిలో నివసించే కొండే వెంకటేశ్వరరావు కుమారుడు త్రినాథ్ (19) చీరాలలో కరెంట్ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. త్రినాథ్ గత నాలుగేళ్లుగా చీరాల వన్‌టౌన్ పరిధిలో నివసించే ఓ యువతిని ప్రేమిస్తున్నాడు. అదే యువతి ఇటీవల చీరాల మండలం విఠల్ నగర్‌కు చెందిన షేక్ గౌస్ ఈసూబుతో పరిచయం పెంచుకోవడంతో వివాదం ముదిరింది. ఇటీవల త్రినాథ్, ఆ యువతి ఇద్దరూ కలిసి ఓ లాడ్జ్ నుంచి బయటకు వస్తున్న దృశ్యాలను షేక్ గౌస్ ఈసూబు, అతని స్నేహితుడు వల్లెపు దేవహర్ష వీడియోగా చిత్రీకరించారు. ఆ వీడియో తొలగించమని త్రినాథ్ కోరినా గౌస్ అంగీకరించకపోవడంతో వారి మధ్య తరచూ గొడవలు జరిగాయి. ఈ నేపథ్యంలో త్రినాథ్‌ను అడ్డు తొలగించాలనే ఉద్దేశంతో జనవరి 27వ తేదీ రాత్రి షేక్ గౌస్ ఈసూబు మద్యం తాగుదామని పిలిచాడు. హరిప్రసాద్‌నగర్ వైన్‌షాప్ సమీపంలో ఫ్లైఓవర్ కింద రైల్వే ట్రాక్ పక్కన మద్యం సేవిస్తూ ఉండగా గౌస్ తన స్నేహితులైన విఠల్‌నగర్‌కు చెందిన వల్లెపు దేవహర్ష, శీలం భగవంతుడులను అక్కడికి రప్పించాడు. మద్యం మత్తులో యువతి విషయాన్ని ప్రస్తావిస్తూ త్రినాథ్‌ను రెచ్చగొట్టడంతో తీవ్ర ఘర్షణ చోటుచేసుకుంది. ఈ సమయంలో ప్రధాన నిందితుడు షేక్ గౌస్ ఈసూబు బీరు బాటిల్‌తో త్రినాథ్ తలపై కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. అనంతరం మిగిలిన నిందితులు త్రినాథ్‌ను పట్టుకుని తల, మెడ, వీపు, ముఖంపై పలుమార్లు కత్తితో దాడి చేశారు. చివరికి సిమెంట్ స్లాబు రాయితో ముఖంపై బలంగా కొట్టడంతో త్రినాథ్ అక్కడికక్కడే మృతి చెందాడు. హత్య అనంతరం రక్తంతో ఉన్న దుస్తులను నిందితుల స్నేహితులైన విఠల్ నగర్ వాసులు కేదురు వెల్లి చంద్రప్రకాశ్, వల్లెపు వాసుల సహాయంతో స్మశానంలో తగులబెట్టినట్లు పోలీసులు తెలిపారు. నిందితులు పరారయ్యేందుకు ప్రయత్నిస్తుండగా సమాచారం అందుకున్న చీరాల వన్‌టౌన్ పోలీసులు వారిని అరెస్ట్ చేశారు. ఈ కేసును వేగంగా ఛేదించినందుకు డీఎస్పీ మొయిన్ పర్యవేక్షణలో పనిచేసిన వన్‌టౌన్ సీఐ సుబ్బారావు, ఎస్ఐ రాజ్యలక్ష్మి, పీఎస్ఐ వెంకటేశ్వరరెడ్డి తదితర పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వ రరావు అభినందించి తగిన రివార్డులు ప్రకటించినట్లు డీఎస్పీ తెలిపారు.

# రానున్న అయిదేళ్లలో పారిశ్రామిక హబ్‌గా ప్రకాశం

**మొదటి పేజీ తరువాయి** రూ.2.16 లక్షలు ఉందన్నారు. వికసిత్ భారత్–2047, స్వర్ణాంధ్రప్రదేశ్ విజన లక్ష్యంతో ప్రకాశం జిల్లా ముందుకు వెళ్తున్నామన్నారు. రామాయపట్నం పోర్టు నిర్మాణంతో రానున్న రోజుల్లో ప్రకాశం జిల్లా పారిశ్రామికహబ్‌గా మారనున్నదన్నారు. జిడివి 59,289.65 కోట్లు కాగా అందులో వ్యవసాయ దాని అనుబంధ రంగాల సెక్టార్ వాటా 25,437.59 కోట్లు, పరిశ్రమల సెక్టార్ వాటా 10,653.82 కోట్లు, సర్వీస్ సెక్టార్ వాటా 23,198.23 కోట్ల రూపాయలని జిల్లా కలెక్టర్ వివరించారు. వెలుగొండ ప్రాజెక్ట్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ఈ సంవత్సరంలో పూర్తి చేసేలా అన్నీ చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. వెలుగొండ ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి అయితే పశ్చిమ ప్రకాశం ప్రాంతం ఎంతో పుర్తోగతి సాధిస్తుందన్నారు. రైల్వే, రోడ్డు కనెక్టివిటి కలిగి హైదరాబాదు, చెన్నై, బెంగళూర్, నగరాలకు రవాణా పరంగా ఎంతో అనుకూలంగా ఉన్న జిల్లా ప్రకాశం జిల్లా అని జిల్లా కలెక్టర్ వివరించారు. పరిశ్రమలకు అవసరమైన భూ వనరులు అధికంగా ఉన్న ప్రకాశం జిల్లాను పారిశ్రామిక ప్రాంతంగా తీర్చిదిద్దేలా మాస్టర్ ప్లాన్ రూపొందించామన్నారు. 65 వేల కోట్లతో సిబిజడ్ ప్లాంట్, 9,074 కోట్ల రూపాయలతో దొనకొండ హబ్, 60 వేల కోట్లతో నేషనల్ ఇన్వెస్ట్మెంట్ అండ్ మానుఫాక్చరింగ్ జోన్, 1.03 లక్షల కోట్లతో బిపిసిఎల్, 4922 కోట్లతో రామాయపట్నం పోర్ట్ ఫేస్ 1069 వేల కోట్లతో ఇండోసోల్ యూనిట్ జిల్లాలో రావడంతో రానున్న రోజుల్లో ప్రకాశం జిల్లా పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందుతుందని, అందుకనుగుణంగా కార్యాచరణ ప్రణాళికలు రుపొందించుచుకోవడం జరుగుచున్నదని కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో సింగపూర్ ఎకానమిక్ కన్సల్టెంట్ ప్రైస్ సీఈవో చూతోక హిమ్, సింగపూర్ కోపరేషన్ ఎంటర్ ప్రైజ్ డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ త్యాలైన్ చీవో, సింగపూర్ సస్టైనబిలిటీ స్టాటజిక్ ప్రాజెక్ట్ సీనియర్ మేనేజర్ నిషశర్థ, రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక శాఖ డైరెక్టర్ బి.గోపాల్, కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశీ, జిల్లా రెవెన్యూ అధికారి చినఓబులేసు, వివిధశాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దేవస్థానం మాహాప్రాకారానికి రూ.1,75,116లు విరాళం

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానం మాహాప్రాకారం నిర్మాణానికి దాతలు 1,75,116 రూపాయలు విరాళం అదేవిధంగా ఆదివారం ఆదాయం 3,00,912 రూపాయలు వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీగిరిరాజ నరసింహాబాబు తెలిపారు. వీటిలో పూజాటికెట్ల విక్రయం ద్వారా 58,270 లడ్డుప్రసాదాలు అమ్మకం ద్వారా 23,340 శాశ్వత అన్నదాన పథకానికి 25,138 పంచామృత అభిషేకం పూజలకు 16,548 ఉచిత ప్రసాదానికి 2500 దేవస్థానం మాహాప్రాకారం నిర్మాణానికి 1,75,116 రూపాయలు మొత్తం 3,00,912 రూపాయలు వచ్చినట్లు ఇఓ తెలిపారు. మాహాప్రాకారం నిర్మాణానికి పొన్నలూరు మండలం పైరెడ్డిపాలెం వాస్తవ్యులు కొండా మాలకొండారెడ్డి, రమణమ్మ (లేట్) కుమారులు నారాయణరెడ్డి, అశ్విని దంపతులు, చిన్ననారాయణరెడ్డి 1,75,116 రూపాయలు ఇచ్చినట్లు ఈసందర్భంగా దాతలను స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి ప్రసాదాలు అందజేసి అభినందనలు తెలిపినట్లు ఈఓ నరసింహాబాబు తెలిపారు.

## చిలుకూరుపాడులో 'పొలం పిలుస్తుంది'

జరుగుమల్లి, మేజర్‌న్యూస్:వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని చిలుకూరుపాడు గ్రామంలో మండల వ్యవసాయ శాఖ అధికారి కాశీ విశ్వనాథ్ పొలం పిలుస్తుంది కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ శనగపంటలో సేంద్రియ విభాగం కాషాయాలు తదితర సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు శివ నాగబాబు పాల్గొన్నారు.

## భూమి సారవంతంగా ఉంటేనే అధిక దిగుబడులు

దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని చౌటపాలెం గ్రామశీలో మండల వ్యవసాయధికారి కె.రాధ ఆధ్వర్యంలో దర్శి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ రమేష్, డాక్టర్ వెంకటేశ్వర్లురెడ్డి పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్నారు. మండల వ్యవసాయాధికారి కె.రాధ వ్యవసాయ శాఖ ద్వారా అమలు జరిగే పథకాలు, ఎ.పి.ఎఫ్.ఆర్ మొబైల్ యాప్ గురించి వివరించారు. టి.వెంకటేశ్వరరెడ్డి, శాస్త్రవేత్త కృషి విజ్ఞాన కేంద్రం, దర్శి ప్రధాన పంటలలో చీడపీడల నివారణ గురించి వివరించారు. అనంతరం నేల ఆరోగ్యం, భూసార పరీక్షా విధానం, ఫలితాల వివరణ, సమస్యాత్మక భూములను బాగు చేయుట, జీవన ఎరువుల గురించిన కరదీపికలను రైతులకు అందజేశారు. నూగులలో కొత్త రకం వైఎల్.యం 146ను ఉచితంగా రైతులకు పంపిణీ చేయుట జరిగింది. ఈ కార్యక్రమంలో వి.ఎ.ఎ నాగమల్లేశ్వరి, రైతులు పాల్గొన్నారు.

# సమాజ సేవ నిస్వార్థమైనది



◆ నారాయణ విద్యాసంస్థ ప్రిన్సిపల్ యస్‌యస్ రాముడు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మార్కాపురం జిల్లా మార్కాపురం పట్టణంలోని గ్లోబల్ హెల్ప్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మేరా భారత్ మహాన్ పురస్కారం అందుకున్న ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బియస్ నారాయణ రెడ్డి సంఘ సేవకులు ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారు గిద్దలూరు పురపాలకంలోని నారాయణ పాఠశాల ఆధ్వర్యంలో అభినందన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ అభినందన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ యస్‌యస్ రాముడు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సమాజసేవ నిస్వార్థమైనది సమాజ సేవ చేసే వారికి అపారమైన మానసిక తృప్తిని సంతోషాన్ని ఆనందాన్ని కలిగించే గొప్పసేవే సమాజం అన్నారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతను పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర, బాల బాలికలు బొకే శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. బియస్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ సేవ అనేది పరమాత్మకు సంబంధించినదన్నారు. సేవ చేసే శక్తిని నాకు ప్రకృతి ఆశీర్వదించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నారాయణ విద్యా సంస్థ ప్రిన్సిపల్ యస్ యస్ రాముడికి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థిని, విద్యార్థులకు ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి జి.కిషోర్ కార్యదర్శి ఎస్సై ఫరూఖ్, వాసవి జాగృతిమిత్ర మండలి క్లబ్ అధ్యక్షుడు ఎస్.హరి కృష్ణ, పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఆటో డ్రైవర్ మృతి



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కొమరోలులోని ఆటో స్టాండ్‌లో గుండెపోటుతో ఆటో డ్రైవర్ షేక్ దాదా పీరా(50)మృతి చెందిన సంఘటన మంగళవారం ఉదయం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గిద్దలూరు కు చెందిన షేక్ దాదా పీరా గత కొన్ని సంవత్సరాలుగా కొమరోలు గ్రామపంచాయతీ గోపానిపల్లి లో నివాసము ఉంటూ ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తూ ఉండేవాడు. ఆటో చార్జీల విషయంలో డిమాండ్ అనేది లేకుండా సామాన్యులకు సహితం తలలో నాలుకల అందరికీ పలుకుతూ అందరి మన్ననలను పొందిన దాదాపీరా ఒక్కసారిగా మృతి చెందాడు అన్న వార్త, ఆయన ఆటో అభిమానులకు, గ్రామస్తులకు, బంధువులకు విషాదంలో ముంచినట్లు అయింది. ఐదు రోజుల క్రితం తన తల్లి మరణంతో మనస్థాపం చెందిన ఆయన, అదే ఆలోచనతో ఆటో స్టాండ్ లో నిలబడి తన ఆటోను శుభ్రం చేసుకుంటూ అక్కడికక్కడే గుండెపోటుతో కుప్పకూలిపోయి చనిపోవడం జరిగింది. వెంటనే ఆటోడ్రైవర్లంతా దాదా పీరాను ఆసుపత్రికి తీసుకువెళ్లిన ఆసుపత్రి సిబ్బంది చనిపోయినాడు అని నిర్ధారించడంతో నిరాశతో వెనుతిరిగి దాదా పీరాను తన స్వగృహానికి చేర్చడం జరిగి ంది. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు కలిగి ఉన్నారు.

## మాజీ మంత్రుల ఇళ్లపై దాడి దుర్మార్గపు చర్య: ధనకోటి



ఉలవపాడు, మేజర్‌న్యూస్: ప్రజాస్వామ్య దేశంలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే దాడులకు పాల్పడుతూ ప్రశ్నించిన నాయకులపై కేసులు పెట్టి అరెస్టు చేసి జైలుకు పంపటం దుర్మార్గమైన చర్య అని రాష్ట్ర వైకాపా సంయుక్త కార్యదర్శి వెలిచర్ల ధనకోటి మంగళవారం తెలిపారు. రాష్ట్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాసిన రాజ్యాంగం నడవటం లేదని, కూటమి ప్రభుత్వం సృష్టించిన రెడ్ బుక్ రాజ్యాంగాన్ని నడిపిస్తున్నారని,ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఇళ్లపై దాడి చేసి పెట్రోల్ బాంబులు వేసి ఇళ్లను తగలబెట్టడం కూటమి ప్రభుత్వానికి ఆనవాయితీగా మారిందని, కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని రావణకాష్టంగా మారుస్తున్న తీరును ప్రజలు గమనిస్తున్నారు. త్వరలో రాష్ట్రంలోని ప్రజలందరూ కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని తెలిపారు.

## ఫీడర్ అంబులెన్స్, రికార్డ్స్ పరిశీలన



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: దోర్నాల ప్రభుత్వ వైద్యశాలలో ఉన్న ఫీడర్ అంబులెన్స్, రికార్డులను ఫీడర్‌అంబులెన్స్, ప్రాజెక్టు మేనేజర్, ఫణీంద్ర అంబులెన్సులను, రికార్డులను మంగళవారం పరిశీలించారు. అనంతరం సుండిపెంటలోఉన్న శ్రీశైలం ఐ.టి డి.ఏ.ప్రాజెక్ట్ ఆఫీసులో పి.ఓ. వెంకట శివప్రసాద్‌ను, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్.ఓ, డాక్టర్.రవినికలిసి శ్రీశైలంలో గల 6 ఫీడర్ అంబులెన్స్ పనితీరు వాటి వెహికల్స్ డేటాను, రికార్డులను ప్రాజెక్ట్ మేనేజర్ ఫణీంద్ర పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈఎంటి రికార్డులను మోహనకృష్ణ హనుమునాయక్, తదితరులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన బాలుడ్ని గంటలో అప్పగింత



వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం మండలంలో తప్పిపోయిన ఓ బాలుడిని పోలీసులు గంట వ్యవధిలోనే గుర్తించి తల్లిదండ్రులకు సురక్షితంగా అప్పగించారు. పోలీసుల అప్రమత్తత, చాకచక్యంతో బాలుడు క్షేమంగా లభించడంతో స్థానికులు వేటపాలెం పోలీసులపై ప్రశంసలు కురిపిస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే..... వేటపాలెం ప్రాంతానికి చెందిన గుత్తి సిద్దార్థ్ అనే బాలుడు మంగళవారం తన చెల్లిని స్కూలు వద్ద దించేందుకు వెళ్లాడు. అనంతరం ఇంటికి వచ్చినప్పుడు తండ్రి మందలించడంతో అలిగి సైకిల్‌పై ఇంటి నుంచి వెళ్లిపోయాడు. బాలుడు తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురై పోలీసులను ఆశ్రయించారు. సమాచారం అందుకున్న వేటపాలెం పోలీసులు వెంటనే స్పందించారు. బాలుడి వివరాలను అన్ని వాట్సాప్ గ్రూపుల్లో షేర్ చేసి గాలింపు చర్యలు చేపట్టారు. ఎస్సై జనార్ధన్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది ప్రత్యేకంగా మానిటరింగ్ నిర్వహించారు. పోలీసుల నిరంతర ప్రయత్నాల ఫలితంగా గంట వ్యవధిలోనే బాలుడిని గుర్తించిన పోలీసులు అతడిని సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించారు. తప్పిపోయిన బాలుడిని సురక్షితంగా కుటుంబ సభ్యులకు అప్పగించిన వేటపాలెం పోలీస్ సిబ్బందిని మండల ప్రజలు, బాలుడి తల్లిదండ్రులు అభినందించారు.

## ద్విచక్రవాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలి



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: స్థానిక నటరాజ్ సెంటర్లో ఎస్సై వెంకట రమణయ్య మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు ఇంటి నుండి బయటకు వచ్చేటప్పుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలన్నారు. హెల్మెట్ ధరించక పోవడమువలన, కారు డ్రైవర్లు షీట్ బెల్ట్ పెట్టుకోక పోవడమువల్ల రోడ్డు ప్రమాదాలలో ఎక్కువ శాతము ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని గుర్తు చేశారు.దేశములో ప్రతిరోజు 28 మంది చొప్పున రోడ్డు ప్రమాదములో హెల్మెట్ వాడక పోవడమువలనే ప్రాణాన్ని కోల్పోతున్నారని అన్నారు. ప్రతిఒక ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, వాహనదారులు సీట్ బెల్ట్ ధరించి ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ ప్రయాణించాలన్నారు. త్రిబుల్ రైడింగ్, పరిమితికి మించి వాహనాలు నడుపుట, మద్యము సేవించి వాహనాలు నడుపుట వంటి చట్ట వ్యతిరేక పనులకు దూరముగా ఉండవలెనని సూచించారు. రూల్స్‌కు అతిక్రమించి వెళితే జరిమానా తప్పదన్నారు. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సోలార్ ప్రాజెక్టుకు భూములు పరిశీలించిన ఆర్డీఓ



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలంలోని పెదగోగులపల్లె రెవెన్యూ పరిధిలో విద్యుత్ ఉపకేంద్రానికి అనుసంధానంగా పియం కుసుం పథకం కింద చేపట్టనున్న సోలార్ ప్రాజెక్టు నిర్మాణానికి సంభందించి భూములను కనిగిరి ఆర్డీవో జి.కేశవర్ధనరెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సోలార్ ప్రాజెక్టుకు అవసరమైన భూమిని పరిశీలించి భూములు ఇచ్చు రైతులతో ఆర్డీఓ మాట్లాడారు. అనంతరం సోలార్ ప్రాజెక్టు నిర్మాణానికి సహకరించి రైతులు అవసరమైన సుమారు పన్నెండు ఎకరాల భూమిని పరిశీలించి భూముల వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కేశవర్ధనరెడ్డి, ఇంచార్జి తహశీల్దార్ వాసు, డిటి కె.వి.ప్రసాద్, ఆర్ఐ సురేష్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ పద్మనాభం, విఆర్వో షరీఫ్, సర్వేయర్లు, రైతులు పాల్గొన్నారు.



## డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన

కనిగిరి, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీ పరిధిలోని 9, 12 వార్డులలో సైడు కాలువలు నిర్మాణానికి మంగళవారం శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. 9వ వార్డులో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, పట్టణ టీడీపి అధ్యక్షులు షేక్ ఫిరోజ్, 12వ వార్డులో కౌన్సిలర్ శ్రీరామ సతీష్, పట్టణ టీడీపీ అధ్యక్షులు షేక్ ఫిరోజ్ లు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపాలిటీలో మౌలిక వసతులైన రహదారులు, సైడు కాలువలు, వీధి లైట్లు, త్రాగునీరు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షులు అచ్చుల రవి, బుల్లా బాలబాబు, నీలిశెట్టి అంజనాయుడు, ఎం.వి.సుబ్బయ్య,షేక్ జంషీర్ అహమద్, షేక్ షరీఫ్, పెన్నా వెంకటేశ్వర్లు, మధుబాబు, సద్గురు మూర్తి, వెన్న శ్రీనివాసులు రెడ్డి, ఏనుగు శ్రీనివాసులు రెడ్డి, చింతలపూడి తిరుపాలు, షేక్ జిలానీ, నాగ పాతూరు, అలీస్, రాచపూడి సుధీర్, నరేష్ ముత్యాల పాల్గొన్నారు.



## కదిరి విద్యాసంస్థల సందర్శన

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కదిరిబాబురావు విద్యాసంస్థలను సూర్య దినపత్రిక స్టేట్ బ్యూరో, జిల్లా మేనేజర్ గొట్టిపాటి నాగేశ్వరరావు, పి9 టీ.వి.మేనేజర్ కిరణ్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల సెక్రెటరీ కరస్పాండెంట్ కదిరి పార్థసారథిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వ్యవసాయ, ఉద్యాన కళాశాలలో వసతులు, విద్యార్థుల నమోదు, తదితర విషయాలను అడిగి తెలుసుకుని వ్యవసాయ, ఉద్యాన విద్యలో రాష్ట్రస్థాయిలో కళాశాలకు మంచిపేరు ఉన్నట్లు అందుకు యాజమాన్యం కల్పిస్తున్న వసతులు, కృషి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ డాక్టర్ పి.వీరన్నగౌడ్, అధ్యాపకులు, పలువురు జర్నలిస్టులు, సిబ్బంది, స్థానికులు ఉన్నారు.



## విజేతలను సత్కరించిన వాసవి క్లబ్ బృందం

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని చిలకపాడు హైస్కూల్లో మంగళవారం జరిగిన ఒక కార్యక్రమంలో వివిధ పోటీల్లో జిల్లాస్థాయి విజేతలైన పాఠశాల 9వ తరగతి విద్యార్థినిలు అన్నవరపు లిఖిత, కుడుముల శ్రావ్య లను సంతనూతలపాడు వాసవి క్లబ్, వాసవి మహిళా క్లబ్ ఆధ్వర్యంలో సత్కరించారు. ఒంగోలులో ఇటీవల జరిగిన 57వ జిల్లా అవతరణ దినోత్సవ వేడుకల్లో జరిగిన క్విజ్ తదితర పోటీల్లో చిలకపాడు హైస్కూల్ విద్యార్థినిలు లిఖిత, శ్రావ్య లు ముందంజలో నిలిచారు. జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు డోలా బాల వీరాంజనేయ స్వామిల సదరు జిల్లా స్థాయిలో ముందంజలో నిలిచిన విద్యార్థినీలైన లిఖిత, శ్రావ్యలకు ఉత్తమ అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమానికి హై స్కూల్ హెచ్ఎం పి.స్వప్న రాజు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.ఎం.ఆత్రేయ, పి.ఈ.టి. భవనారాయణ, గైడు టీచర్ శకుంతల దేవి తదితరులు పాల్గొన్నారు.

## మర్రిపాలెం చింతలలో 'పొలం పిలుస్తుంది'



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని చింతల, మర్రిపాలెం గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ పాల్గొని గ్రామంలో సాగులో ఉన్న మొక్కజొన్న మరియు జొన్న పంటలను సందర్శించడం జరిగింది. ప్రస్తుతం మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు కత్తెన పురుగును గుర్తించడం జరిగింది. వ్యవసాయ శాఖ ద్వారా ఈ పంట నమోదు,భూసార పరిరక్షణ పథకం రైతు విశిష్ట నమోదు సంఖ్య రైతు యాప్ వాటి గురించి రైతులకు అవగాహన కల్పించారు రబీలో సాగుచేసిన పంటలను ఈ నెల 20వ తేదీ లోపల ఈ పంట నమోదు చేసుకోవాలని రైతులకు తెలియజేశారు. అలాగే రైతు ఈ కేవైసీ కూడా చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు వి.పరిపూర్ణ, రైతులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల



## తాటిపర్తి నోరు అదుపులో పెట్టుకో..

### వైసిపి చిల్లర రాజకీయాలు మానుకోవాలి
### పవన్‌కళ్యాణ్‌పై తప్పుడు ప్రచారం చేస్తే ఊరుకోం
### మాల కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్మన్ పెదపూడి విజయ్

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌పై అవాకులు చవాకులు పేలుతూ, తప్పుడు ప్రచారం చేస్తే చూస్తూ ఊరుకోమని మాల కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్మన్ పెదపూడి విజయ్ వైసిపి నేతలను హెచ్చరించారు. ఒంగోలులోని జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో మంగళవారం మీడియా తో మాట్లాడుతూ ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే నీలి మీడియా ఛానల్ డిబేట్లో పవన్ కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయటాన్ని ఖండించారు. జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో పవన్ కళ్యాణ్ సమావేశం మధ్యలో లేచి వెళ్లిపోయారని, పవన్ కళ్యాణ్ అలిగారని మాట్లాడటం దుర్మార్గమన్నారు. పవన్ కళ్యాణ్ పూర్తి సమావేశాన్ని నిర్వహించి, ఆ తర్వాత నాయకులకు దిశా నిర్దేశం చేశారని గుర్తుచేశారు. అసలు మా సమావేశాల గురించి, మా వ్యక్తిగత విషయాలు గురించి మాట్లాడటానికి చంద్రశేఖర్ ఎవరని ప్రశ్నించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డికి జగన్ కొడుకు కాబట్టి అతన్ని ముఖ్యమంత్రి చేయడమే వైసిపి మూల సిద్ధాంతం తప్ప, ప్రజా సమస్యలు కావని అన్నారు. పవన్ కళ్యాణ్ ఓడిపోయిన సమయాలలో కూడా ప్రజల పక్షాన నిలిచి ప్రజా సమస్యలపై పోరాటాలు చేశారని గుర్తు చేశారు. వైసిపి హయాంలో తిరుపతి లడ్డులో కల్తీ జరిగిందని సెంట్రల్ ఫుడ్ ఇన్స్టిట్యూట్ ఇచ్చిన నివేదికను ఎందుకు దాచి పెట్టారో చెప్పాలని నిలదీశారు. ఈ సమావేశంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు, ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ చిట్టెం ప్రసాద్, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ జిల్లా నాయకులు పర్వత రెడ్డి కిషోర్, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కళ్యాణ్ ముత్యాల పాల్గొన్నారు.



## పొరపాట్లకు తావులేకుండా పాసు పుస్తకాలు పంపిణీ చేయాలి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా పటిష్టంగా పంపిణీ జరిగేలా చూడాలని సిసిఎల్‌ఎ ముఖ్య కమిషనర్ జి. జయలక్ష్మి, జిల్లా కలెక్టర్లకు సూచించారు. రాష్ట్రంలో రీ సర్వే, పట్టాదార్ పాస్ పుస్తకాల రెండవ విడత పంపిణీ, తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్‌తో కలిసి రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, డిఆర్‌ఓలు, ఆర్డీఓలతో రాష్ట్ర భూ పరిపాలనా శాఖ ముఖ్య కమిషనర్ మంగళవారం రాష్ట్ర సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ముఖ్య కమిషనర్ జి.జయలక్ష్మి మాట్లాడుతూ పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలన్నారు. రైతులకు ఎక్కడా ఏ సమస్య రాకుండా పాస్ పుస్తకాల పంపిణీని పూర్తిచేయాలన్నారు. కలెక్టర్ పి. రాజాబాబు, జెసి కల్పనా కుమారి, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, ఎస్‌ఈ ఇరిగేషన్ వరలక్ష్మి, కలెక్టరేట్ ల్యాండ్ సెక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఒంగోలు సౌత్ బైపాస్‌లో కార్డెన్ సర్చ్



ఒంగోలు క్రైం, మేజర్‌న్యూస్: ఒంగోలు నగరంలోని సౌత్ బైపాస్‌లోని ప్రగతి కాలనీలో డిఎస్పీ రాయ పాటి శ్రీనివాసరావు నేతృత్వంలో ఒంగోలు సబ్ డివిజన్ పోలీస్ సిబ్బందితో కార్డెన్ సర్చ్ నిర్వహించారు. కాలనీలో పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని 22 మోటార్ సైకిళ్లు, 2 ఆటోలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డిఎస్పీ శ్రీనివాసరావు కాలనీవాసులను గంజాయి, ఇతర మాదక పదార్థాల ప్రభావాల గురించి అవగాహన కల్పించారు. ప్రజల భద్రత, ఆరోగ్యం ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, గంజాయి వద్దు, ఆరోగ్యం నిజమైన సంపద అని వారికి స్పష్టంగా వివరించారు. కార్డెన్ సర్చ్ అనంతరం డిఎస్పీ కాలనీవాసుల సహకారంతో డ్రగ్స్ రహిత సమాజం కోసం ర్యాలీ నిర్వహించారు.


# వసతిగృహాల విద్యార్థులపై ప్రత్యేక ఫోకస్: మంత్రి స్వామి

**సూర్యప్రతినిధి, ఒంగోలు**

**వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థుల విజయం ప్రభుత్వ ప్రతిష్టగా మారాలని, రాబోయే పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా అధికారులు, ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి స్పష్టం చేశారు. పదో తరగతి, ఇంటర్ పరీక్షలకు కేవలం 40 రోజులు మాత్రమే ఉందని, కార్యాచరణపై దృష్టి సారించి గ్రేడ్‌ల పెంపే లక్ష్యం.. ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.**

సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులందరూ రాబోయే పదో తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ, విభిన్న ప్రతిభావంతుల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ స్వామి స్పష్టం చేశారు. ఈ మేరకు మంగళవారం మధ్యాహ్నం సచివాలయం నుంచి రాష్ట్ర డైరెక్టర్ లావణ్యవేణితో కలిసి రాష్ట్రంలోని డిప్యూటీ డైరెక్టర్లతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలకు కేవలం 40 రోజులే సమయం ఉన్నందున, ప్రతి నిమిషాన్ని విద్యార్థుల ప్రగతికి వినియోగించాలని ఆదేశించారు. వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులందరూ 100 శాతం ఉత్తీర్ణత సాధించడమే తక్షణ కర్తవ్యమని పేర్కొన్నారు. విద్యార్థుల సామర్థ్యాన్ని బట్టి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, 'డి' గ్రేడ్ విద్యార్థులు 'సి'కి, గ్రేడ్ విద్యార్థులు 'బి'కి, అలాగే 'బి' గ్రేడ్ విద్యార్థులు 'ఏ' గ్రేడ్‌కు చేరుకునేలా ఉపాధ్యాయులు, అధికారులు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం అందించిన 'షైనింగ్ స్టార్', 'రైజింగ్ స్టార్' స్టడీ మెటీరియల్‌ను విద్యార్థులతో క్షుణ్ణంగా చదివించాలని, ఇవి మంచి మార్కులు సాధించేందుకు కీలకంగా ఉపయోగపడతాయని మంత్రి తెలిపారు. ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ విద్యార్థులందరూ తప్పనిసరిగా ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకోవాలని, ప్రతిభ





గల విద్యార్థులను గుర్తించి ఉన్నత చదువుల వైపు ప్రోత్సహించాలని ఆదేశించారు. పదో తరగతి పూర్తిచేసిన విద్యార్థులకు ఎంసెట్ వంటి ప్రవేశ పరీక్షలపై ఇప్పటి నుంచే అవగాహన కల్పించాలని సూచించారు. పరీక్షల సమయంలో విద్యార్థుల ఆరోగ్యం అత్యంత కీలకమని పేర్కొన్న మంత్రి, వసతి గృహాల్లో మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించడంతో పాటు పారిశుద్ధ్యంపై ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. హాస్టల్‌లో చదువుతున్న ప్రతి విద్యార్థిని కుటుంబ సభ్యుడిగా భావించి సంరక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.

**ఆరోగ్యం, పోషణ, పారిశుద్ధ్యం విషయంలో రాజీపడొద్దు**

వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, శారీరక సౌకర్యాలు ప్రభుత్వానికి ప్రాధాన్యం. పది, ఇంటర్మీడియట్ పరీక్షల సమయాల్లో పౌష్టికాహారం, సరైన మెనూ, శుభ్రత పై ఎటువంటి రాజీ లేకుండా పూర్తి శ్రద్ధ తీసుకోవాలని సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు, మంత్రి స్వామి ఆదేశించారు. వసతి గృహాల్లో హాస్టల్ వాతావరణం శుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉండేలా సీసీమెట్ల, శౌచాలయాల, తాగునీటి సరఫరా, అలాగే పౌష్టికాహారం సకాలంలో అందించడంపై అధికారులు కసరత్తుగా పర్యవేక్షిస్తున్నారు. చదువుతున్న విద్యార్థుల ఆరోగ్యం, శారీరక పరిరక్షణ ప్రభుత్వ ప్రధాన కర్తవ్యం అని మంత్రి తెలిపారు.

# ప్రజల్లో విశ్వాసం కోల్పోయిన వైసీపీ: యామిని శర్మ

**సూర్యప్రతినిధి, ఒంగోలు**

వైసీపీ నేతల భాష, ప్రవర్తన కారణంగానే ఆ పార్టీ ప్రజల్లో పూర్తిగా విశ్వాసం కోల్పోయిందని భారతీయ జనతా పార్టీ (బిజెపి) రాష్ట్ర అధికార ప్రతినిధి, జాతీయ కౌన్సిల్ సభ్యురాలు సాధినేని యామిని శర్మ తీవ్రంగా విమర్శించారు. మంగళవారం ఒంగోలులోని బిజెపి కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. మహిళల పై అసభ్య వ్యాఖ్యలు, అసెంబ్లీలో సంస్కారహీన రాజకీయాలు వైసీపీ పాలనకు నిదర్శనమని ఆమె వ్యాఖ్యానించారు. అసెంబ్లీలో మహిళా నేతలపై క్యారెక్టర్ అసాసినేషన్ చేయడం, తల్లుల పేర్లు, వ్యక్తిగత అంశాలను రాజకీయ ఆయుధాలుగా వాడటం అత్యంత దిగజారిన రాజకీయమని మండిపడ్డారు. అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు మహిళా సమాజాన్ని



అవమానించడమేనని పేర్కొన్నారు. ఇలాంటి నేతలతో మహిళలు, కుటుంబాలు ఎలా భవిష్యత్తును నమ్మగలరని ప్రశ్నించారు. తిరుపతి లడ్డు కల్తీ ఘటనపై కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సుమారు రూ. 250 కోట్ల విలువైన ఈ కుంభకోణంలో పవిత్ర ప్రసాదాన్ని కూడా వదలకుండా కల్తీ చేశారని ఆరోపించారు. ఆవు నెయ్యి స్థానంలో పామాయిల్, రసాయనాలు వాడటం ద్వారా భక్తుల విశ్వాసాన్ని వైసీపీ ప్రభుత్వం దెబ్బతీసిందన్నారు. ఈ వ్యవహారంలో బాధ్యత నుంచి తప్పించుకునేందుకు వైసీపీ నేతలు డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. హిందువుల మనోభావాలను పదేపదే గాయపరుస్తూ కూడా వైసీపీ నేతల్లో ఎలాంటి పశ్చాత్తాపం లేదని దుయ్యబట్టారు. ఆలయాల విషయంలో జరిగిన అవకతవకల పై ప్రశ్నించిన హిందువులను జైలుకు పంపిన చరిత్ర వైసీపీదేనని పేర్కొన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అభివృద్ధి, మంచి పాలనపై దృష్టి పెట్టిందని, లడ్డు కల్తీ ఘటనపై సుప్రీంకోర్టు దర్యాప్తుతో నిజాలు బయటకు వస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు. తప్పు చేసిన వారెవ్వరినీ వదిలిపెట్టబోమని ఆమె స్పష్టం చేశారు.


# మనోధైర్యంతో మహమ్మారిని ఎదుర్కోవాలి

**అందుబాటులో అధునాతన వైద్యసేవలు, శస్త్రచికిత్సలు**
**తొలి దశలో గుర్తిస్తే నివారణ సాధ్యం**
**ఎంఎన్ఆర్ క్యాన్సర్ సెంటర్ వైద్యులు డాక్టర్ ఆర్.వి.రఘునందన్**
**నేడు ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : మానవ జాతిని వణికిస్తున్న క్యాన్సర్ మహమ్మారి అంతం ఇక మన చేతుల్లోనే. క్యాన్సర్ వ్యాధిని నియంత్రించాలన్న, అంతం చేయాలన్నా.. ప్రతి ఒక్కరిలో వ్యాధిపై అవగాహన ఎంతో అవసరం. తొలి దశలోనే వ్యాధిని గుర్తిస్తే మహమ్మారి బారి నుండి మనం చులువుగా తప్పించుకోవచ్చు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా క్యాన్సర్‌పై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఎన్నో ప్రచార కార్యక్రమాలు చేపడుతున్నాయి. మారిన జీవనశైలి, వివిధ రకాల ఆహారపు అలవాట్ల వల్ల పురుషులు, మహిళలు అనే లింగభేదం లేకుండా ప్రస్తుతం చాలా మంది అనేక రకాల క్యాన్సర్ల బారిన పడుతున్నారు. క్యాన్సర్ ఎవరికి ఎప్పుడు, ఎందుకు, ఎలా వస్తుందో చెప్పలేము. క్యాన్సర్ శరీరంలోని ఏ భాగంలోనైనా రావొచ్చు. నోరు, ఛాతీ, ఊపిరితిత్తులు, గొంతు, స్వరపేటిక, రొమ్ము, శ్వాసకోశ, ప్రోస్టేట్, పేగు, జీర్ణశయ, కాలేయ క్యాన్సర్‌ల వంటి దాదాపు వందకు పైగా క్యాన్సర్ రకాలు ఉన్నాయి. అయితే గడిచిన 30 సంవత్సరాల్లో ప్రపంచవ్యాప్తంగా 50 ఏళ్ల లోపు వయస్సు గల వారిలో క్యాన్సర్ కేసులు ఏకంగా 79 శాతం పెరిగాయంటే ఈ వ్యాధి ప్రభావం ఏ మేర వ్యాపిస్తుందో తెలుస్తుంది. ఈ మధ్యకాలంలో క్యాన్సర్‌కి అధునాతన ట్రీట్మెంట్ విధానాలైన కీమోథెరపీ, రేడియేషన్ థెరపీ, హార్మోన్ థెరపీ, ఇమ్యునోథెరపీ, టార్గెటెడ్ థెరపీ, బోన్ మ్యారో (ట్రాన్స్ ప్లాంట్ వంటి ఉత్తమ చికిత్సలు అందుబాటులో ఉన్నాయి.

**ముందస్తు అవగాహనతోనే అంతం: డాక్టర్ ఆర్.వి.రఘునందన్**


తొలిదశలోనే గుర్తిస్తే క్యాన్సర్ వ్యాధి నివారణ సాధ్యమని హెచ్‌సిజి ఎంఎన్ఆర్ క్యాన్సర్ సెంటర్ ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ ఆర్.వి.రఘునందన్ పేర్కొన్నారు. మారుతున్న కాలానుగుణంగా వయస్సు తారతమ్యం లేకుండా క్యాన్సర్ వ్యాధి చోకే అవకాశాలు మెండుగా ఉన్నాయని వివరించారు. క్యాన్సర్ వ్యాధి రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ఎంతో అవసరమని చెప్పారు. వ్యాధి నిర్ధారణ పరీక్ష ద్వారా తొలి దశలోనే అధునాతన వైద్య సేవలు అందించి రక్షించవచ్చునని తెలియజేశారు.



# పోటీల్లో ప్రతిభ చాటిన టిఎంరావు పాఠశాల విద్యార్థులు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: విజ్ఞాన్ బాల మహోత్సవంలో వివిధ రంగాలలో మండల కేంద్రమైన భట్టిప్రోలు తమ్మన మల్లికార్జున రావు ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు.సినియర్ నాటికల పోటీలలో రాష్ట్రస్థాయిలో మూడో స్థానాన్ని పొందారు. సక్రమంగా సెల్ఫోన్ వాడుట అనే నాటికలో యామినీ లత, ప్రణీత సాయి, తిరుపతమ్మ, దయానా, మహాలక్ష్మిలు అభినయించారు.నాటిక రచన, దర్శకత్వం చిన్న వెంకట ఉమామహేశ్వరరావు మాస్టర్,సహకారం డి లక్ష్మీపార్వతి అందించారు. ఐఏఎస్ కృష్ణ తేజ గారి చేతుల మీదగా జ్ఞాపిక సర్టిఫికెట్స్,రూ 1000 ల క్యాష్ ప్రైజ్ అందుకున్నా రు.సీనియర్ తెలుగు వక్తృత్వం లో ద్వితీయ స్థానాన్ని దడిగ యామినీ లత కైవసం చేసుకుని సిల్వర్ మెడల్, సర్టిఫికెట్,రూ 750 ల క్యాష్ ప్రైజ్ అందుకుంది.క్లే మౌల్డింగ్ అనే అంశంలో జూనియర్ విభాగంలో త్రినాథ్ మూడవ స్థానాన్ని కైవసం చేసుకున్నాడు సర్టిఫికెట్,బ్రాంజ్ మెడల్,రూ 500 ల క్యాష్ ప్రైజ్ అందుకున్నాడున. పాఠశాల కరస్పాండెంట్ పులికొండ మల్లికార్జునరావు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు చందు లూరి రామకోటేశ్వరరావు, ప్రధానోపాధ్యాయురాలు విష్ణు మొలకల కోటేశ్వరమ్మ,ఎస్ ఎం సి చైర్మన్ సుగుణ కుమారి,లక్ష్మీ పార్వతి, సత్య రత్న,బెల్లంకొండ శ్రీనివాసరావు,చేబ్రోలు శ్రీనివాసరావు మురళీధర్,అనూల్ హక్,రమ్య,దీప్తి తదితర ఉపాధ్యాయులు అభినందించారు.






## వాహనాలను తనిఖీ చేసి చలానాలు

- డ్రైవర్ ఫోన్‌పేకు చలానాలు చెల్లింపులు
- యద్దనపూడి ఎస్సై రత్నకుమారి తీరుపై పలు విమర్శలు

యద్దనపూడి, మేజర్‌న్యూస్: యద్దనపూడి గ్రామంలో ఎస్సై రత్నకుమారి ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ నిర్వహించారు. సరైన పత్రాలు, హెల్మెట్ ధరించని వారికి జరిమానాలు విధించారు. వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగించి తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. జరిమానావిషయంలో ఓ రిపోర్టర్ ఏలూరి క్యాంపు కార్యాలయానికి విధుల నిమిత్తం వెళుతున్నాడు. రిపోర్టర్ అని చెప్పినా కూడా వినకుండా జరిమానా విధించారు. మీ సేవాలో చలానా కట్టమని చెప్పి తన డ్రైవర్ ఫోన్ నెంబర్‌కు ఫోన్ పే నుండి చెల్లింపులు చేపట్టించారు. ఇదేమని ప్రశ్నించగా తరువాత చలానా కడతామని చెప్పి బదులిచ్చారు. చలానా కన్నా అధికంగా తన డ్రైవర్‌కు చెల్లింపులు చేయిస్తున్నారనే విమర్శలు వినవస్తున్నాయి. మీ సేవలో కట్టాల్సిన చలానాలు తన డ్రైవర్‌కు కొట్టించటంలో ఆంతర్యమేమిటో అని వాహన చోదకులు ప్రశ్నిస్తున్నారు.



## భక్తుల అవసరాలకు అనుగుణంగా వసతిగృహాలు పనిచేయాలి

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మహాశివరాత్రి సందర్భంగా దేవాలయాలకు వచ్చే భక్తుల అవసరాలకు అనుగుణంగా వసతి గృహాల నిర్వాహకులు సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర మాజీ మంత్రి, వేమూరు శాసనసభ్యులు నక్క ఆనందబాబు సూచించారు.గోవాడ శ్రీ బాల కోటేశ్వర స్వామి వారి దేవస్థానం ఆవరణలో ఐలవరం పద్మశాలీయ బహుత్తమ సంఘం ఆధ్వర్యంలో అన్న సత్రం ఏర్పాటు చేస్తున్న నేప థ్యంలో పద్మశాలియ సంఘం రూపొందించిన క్యాలెండర్ ను ఆనందబాబు క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మాచర్ల నాగరాజు, వామనపల్లి కోటేశ్వరరావు,దీపాల శివప్రసాద్,వంగర ఎల్లారయ్య,పులిమి దోలా శివకుమార్,కె యశోద కృష్ణ,పి తిరువెంగళరావు,ఏకే కోటి నాగులు,జి శ్రీమన్నారాయణ, ఆర్ యధునందన కుమార్ తదితర పద్మశాలి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## సేవ సేతు కార్యక్రమాలపై అంగన్వాడీలకు అవగాహన



కొల్లూరు, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు సమకూర్చుకునేందుకు సేవా సేతు కార్యక్రమం ను అమలు చేయనున్నట్లు సిడిపిఓ లక్ష్మీదేవి తెలిపారు. మంగళవారం కొల్లూరు మండల పరిషత్ కార్యాలయంలో అమృతలూరు ప్రాజెక్ట్ అంగన్వాడి ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిడిపిఓ లక్ష్మీదేవి మాట్లాడుతూ సేవ సేతు కార్యక్రమంలో అంగన్వాడీ కేంద్రాలకు మౌలిక సదుపాయాలు సమకూర్చుకునేందుకు దాతలు నుండి సహాయ సహకారాలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో ప్రజల నుండి ప్రజాప్రతినిధుల ద్వారా అంగన్వాడీ కేంద్రాలకు కావలసిన మౌలిక సదుపాయాలను వివరించి సేవ సేతు కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలన్నారు. కేంద్రాలకు సంబంధించిన రికార్డులను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. కేంద్రాల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు అంగన్వాడీ కేంద్రాల పరిశుభ్రంగా ఉంచాలని ప్రభుత్వం సూచించిన సమయాలలో విధులు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు విజయలక్ష్మి, అమృతవాణి ,నాంచారమ్మ ,శకుంతల, సంపూర్ణ, సునీత, రజిని, ఫజరున్నిసా, ఐదు మండలాల అంగన్వాడి కార్యకర్తలు బిబిస యోగా లక్ష్మీ పాల్గొన్నారు.




## స్వర్ణ గ్రామంలో యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే

కారంచేడు, మేజర్‌న్యూస్: కారంచేడు మండలం స్వర్ణ గ్రామంలో మంగళవారం యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ లవన్న మండల తహసిల్దార్ నాగరాజు పాల్గొన్నారు. కుటుంబ సభ్యుల వివరాలు, విద్య ,ఉపాధి ,ఆదాయం, ఆస్తి, నివాస స్థితి, వివరాలను సేకరించారు. ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందించేందుకే యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే కార్యక్రమం నిర్వహిస్తుందని తెలిపారు. ప్రజలందరూ యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే లో ఖచ్చితమైన సమాచారాన్ని అందించి అధికారులకు సిబ్బందికి సహకరించాలని కోరారు కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీలు సిడిపిఓకు సమ్మె నోటీసు అందజేత



రేపల్లె, మేజర్‌న్యూస్: అంగన్వాడీ వర్కర్లు,హెల్పర్ల కి కనీసవేతనాలు అమలుచేయాలి దేశవ్యాప్తంగా బడ్జెట్ పెంపుదల చేయాలి అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ సిఐటియు బాపట్ల జిల్లా కోశాధికారి సిహెచ్ మణిలాల్ డిమాండ్ చేశారు మంగళవారం సిఐటి యు ఆధ్వర్యంలో స్థానిక సి డి పి ఓ కార్యాలయం వద్ద భోజనం విరామ సమయంలో సిడిపిఓ సుచిత్రకు సమ్మెనోటీస్ అందజేశారు ఈ సందర్భంగా మణిలాల్ మాట్లాడుతూ ఐసిడిఎస్ కి ప్రభుత్వాలు బడ్జెట్లో నిధులు తగ్గిం చటం వల్ల సరైన మౌలిక సదుపాయాలు,మంచి నాణ్యమైన ఆహారం,ఐసిడిఎస్ వ్యవస్థలో భాగమైన వర్కర్లు,హెల్పర్లు సరైన వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి,ప్రధానంగా అంగన్వాడీ వర్కర్ల,హెల్పర్స్ ను ప్రభుత్వ ఉద్యో గులుగా గుర్తించాలని,కనీస వేతనాలు,పెన్షన్, సామాజిక భద్రత సౌకర్యాలు అమలుచేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు 26,000, కనీసవేతనాలు 10,000 పెన్షన్ చెల్లించాలి, రిటైర్ అయిన అంగన్వాడీలకు సుప్రీంకోర్టు తీర్పుప్రకారం గ్రాట్యుటీ చట్టం అమలు చేయాలి, ఐసిడిఎస్ ప్రైవేటీకరం చరాదు, ఎఫ్ఆర్ఎస్ యొక్క ఇ-కెవైసి పేరుతో లబ్ధిదా రులను తొలగించరాదు,డిజిటలైజేషన్ ఎఫ్ ఆర్ ఎస్ పేరుతో అంగన్వాడీ వర్కర్లు,హెల్పర్లను వేధించకూడదు, ఐసిడిఎస్ కు సంబంధం లేని అదనపు పనులైన పెన్షన్ పంపిణీ లాంటి ఇతర పనులు అప్పగించరాదన్నారు.ఈ కార్యక్రమంలో రేపల్లె ప్రాజెక్ట్ అధ్యక్షురాలు కే.రత్నకుమారి, కార్యదర్శి టీ.నిర్మల,కోశాధికారి ఎన్. కృష్ణకుమారి, డి.జ్యోతి,హేమలత, రజిని, జయ ప్రద,వెంకటలక్ష్మి,శ్రీలత తదితరులు పాల్గొన్నారు.



## సమ్మె నోటీస్ అందజేత

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: ఈ నెల 12వ తేదిన దేశవ్యాప్తంగా తలపెట్టిన సమ్మెకు మద్దతుగా సమ్మెలో పాల్గొన్నట్లు మండలంలోని అమ్మనబ్రోలు, నాగులుప్పలపాడు ప్రాధమిక ఆరోగ్యకేంద్ర సిబ్బందికి ఆశావర్కర్లు సమ్మెనోటీస్‌ను మంగళవారం అందచేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి జి బసవపున్నయ్య మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి కేంద్రప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దుచేయాలని, అదేవిధంగా వ్యవసాయాన్ని దెబ్బతీసే విధంగా తీసుకువచ్చిన చీకటి చట్టాలకు వ్యతిరేకంగా రైతాంగం చేపట్టిన ఉద్యమఫలితంగా దిగివచ్చిన కేంద్రప్రభుత్వం తిరిగి మరలా ఆచట్టాలను అమలు చేసేందుకు పూనుకుందని విమర్శించారు గ్రామీణ పేదలకు ఆసరాగా ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు పేరుమార్పి రాష్ట్రాలపై భారం మోపిందని తద్వారా ఆపథకం ఎత్తివేసేందుకు కుట్రలో భాగమే నన్నారు ఈ విధానాలకు వ్యతిరేకంగా 12 వ తేదిన కార్మిక ,కర్షక రైతాంగం చేపట్టిన దేశవ్యాప్త సమ్మెలో వివిధరంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు ,అంగన్ వాడీలు ,ఆశావర్కర్లు , రైతాంగం అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో అమ్మనబ్రోలు ,నాగులుప్పలపాడు ఆశావర్కర్లు పాల్గొన్నారు.



## కుష్టు రహిత సమాజ నిర్మాణమే ప్రభుత్వాల ధ్యేయం

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: జాతీయ కుష్టు నివారణ లో భాగంగా మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని ఏ.ఈ.ఎల్. స్కూలు,పరిసరాల్లో మంగళవారం భట్టిప్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు, ర్యాలీ లు నిర్వహించారు.ఈ సందర్భంగా కుష్టు వ్యాధి లక్షణా లను గుర్తించి వారిని సమాజంలో వివక్షత చూపకు ండా గౌరవాన్ని కాపాడటం కుష్టు వ్యాధి నివార ణకు సామూ హికంగా కృషి చేస్తామని విద్యార్థిని,విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. కార్యక్రమంలో భట్టిప్రోలు కమ్యూ నిటీ హెల్త్ ఆఫీసర్ మంగరాజు, ఏ.ఎన్ ఎం కె కుమారి, ఉపాధ్యాయులు ఆశాకార్యకర్తలు కూరేటి రమాదేవి, పయర్ల వెంకటేశ్వరమ్మ, ఎ.గాయత్రి,కె.ప్రమీల అంగనవాడి టీచర్లు జాలాది నిర్మల, కట్టుపల్లి సుహాసినిలు పాల్గొన్నారు.

## ఛలో ఢిల్లీకి తరలిరావాలి: ఎస్టీయు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఏఐజాక్టో ఆధ్వర్యంలో ఫిబ్రవరి 5న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఎస్టీయు జిల్లా అధ్యక్షులు టి.కె.యస్ ప్రసాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.దేశా నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2010 కంటే ముందు నియామకం పొందిన ఉపాధ్యాయులు టెట్ పరీక్ష ఉత్తీర్ణులు కావాలని సుప్రీం కోర్ట్ తీర్పు ఇచ్చిన నేపథ్యంలో టెట్ పరీక్ష నుండి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని చెప్పారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా పలు ప్రభుత్వాలు, ఉపాధ్యాయ సంఘాలు సుప్రీంకోర్టులో రివ్యూ పిటీషన్ వేశాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకొని పార్లమెంటులో విద్యాహక్కు చట్ట సవరణ చేయాలని కోరారు. సుప్రీంకోర్టులో రివ్యూ పిటీషన్ వేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిపాదించిన జిపిఎస్, యుపిఎస్ విధానాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని పాత పెన్షన్ విధానానికి ప్రత్యామ్నాయం లేదని వెంటనే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఆర్థిక కార్యదర్శి జిడిసి రంగయ్య, జిల్లా సిపియస్ కార్యదర్శి యేలం వేణు గోపాల్, కొమరోలు మండల అధ్యక్షులు పి.రామ్ ప్రసాద్, గిద్దలూరు ప్రధానకార్యదర్శి జె.ఎం.శివ ప్రసాద్, రాచర్ల మండల ప్రధాన కార్యదర్శి ఎన్.ఆర్.చంద్రమోహన్, ఆర్థిక కార్యదర్శి బెల్లం వేణు గోపాల్ పాల్గొనడం జరిగినది.

## కనకనాగవరపమ్మ ఆలయంలో హుండీ లెక్కింపు

వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం మండలం రావూరిపేటలో వెలసి ఉన్న శ్రీ శ్రీ కనకనాగవరపమ్మ దేవస్థానంలో మంగళవారం హుండీని తెరిచి లెక్కింపు నిర్వహించారు. గత ఆరు నెలల కాలానికి గాను హుండీ ద్వారా మొత్తం రూ.3,54,907 ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఒంగోలు దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ సిహెచ్ .వేణుగోపాలరావు ఆధ్వర్యం లో హుండీ లెక్కింపు క్రమబద్ధంగా జరిగింది. ధర్మ కర్తల మం డలి చైర్మన్ వలేటి ఆంజనేయులు, ధర్మకర్తలు యర్రా శివనాగమల్లేశ్వరి, గుత్తి వీరప్రసాద్, గోవిందు సుబ్బారావు, వెంకట్రావు, మాజీ ధర్మకర్త బండ్ల వెంకటేశ్వర రావు (బాబు), ఈవో పోతిని శ్రీనివాసరావుతో పాటు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల




## రైతు విశిష్ట సంఖ్య నమోదు చేసుకోవాలి

రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి రైతు విశిష్ట సంఖ్యను నమోదు చేసుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అందించే సహాయాన్ని పొందాలని మండల వ్యవసాయ శాఖ అధికారి ఏ మహేష్ బాబు సూచించారు. మంగళవారం మండల పరిధిలోని అరవపల్లి నల్లూరు గ్రామాలలో పొలం పిలుస్తూ కార్యక్రమంలో భాగంగా రెండో పంట వేసిన పొలాలను పరిశీలించి మొక్కజొన్నకు మినుము పంటలకు రైతులకు సూచనలు సలహాలు అందజేశారు అనంతరం ఏవో మాట్లాడుతూ ఏపీ ఎఫ్ ఆర్ రైతు విశిష్టత నమోదు రైతులందరూ నమోదు చేసుకోవాలని పెండింగ్లో ఉన్న వారందరూ రైతు సేవా కేంద్రాలు సంప్రదించి ఆ సంఖ్యల పొందాలని కోరారు ఫిబ్రవరి 20వ తేదీ వరకు తుది గడువు ఉందని తెలిపారు.రైతులందరూ ఏపీ ఎయిమ్స్ 2.0 యాప్ ఇన్స్టాల్ చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వి ఏ ఏ లు సాయి, సుధీర్ రైతులు పాల్గొన్నారు.



## ఆరుతడి పంట పొలాలకు సాగునీరు అందివ్వాలి

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలో నాగార్జునసాగర్ కుడి ప్రధాన కాలువ ఆయకట్టు పరిధిలో గల గుట్టల ఉమ్మడివరం నుండి మేడపి అన్న సముద్రం ఎండూరు వారి పాలెం గణపవరం త్రిపురాంతకం కంకణాలపల్లి మిరియంపల్లి ఒడ్డుపాలెం సోమేపల్లి రాజుపాలెం శ్రీనివాస్ నగర్ తదితర గ్రామాల్లో ముఖ్యంగా ఖరీఫ్ సీజన్లో వరి సాగు తిండి గింజల కోసం సాగు చేస్తారు. వరి పంట పెట్టిన పెట్టుబడికి అనుకున్నంత ధాన్యందిగుబడి రాకపోవడంతో రైతులు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ తరుణంలో రెండవ పంటగా రబి సీజన్లో మొక్కజొన్న మినుము పెసర పత్తి తదితర పంటలకు ఆరుతడి నీరు అవసరమని పెట్టుబడి కూడా కొంతమేర తగ్గుతుందని రైతులు భావించారు. రైతు శ్రమను గుర్తించి ఆరుతడి పంటలకు సాగర్ నీరు ఇచ్చి అన్ని విధాల ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని మండల రైతులు ప్రభుత్వానికి అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.





## వ్యాధి నిర్ధారణలో ల్యాబ్ టెక్నీషియన్ల పాత్ర కీలకం

బాపట్ల మేజర్‌న్యూస్: ప్రభుత్వ వైద్యశాలల్లో రోగులకు వ్యాధి నిర్ధారణ చేయడంలో ల్యాబ్ టెక్నీషియన్లది అత్యంత కీలకమైన పాత్ర అని బాపట్ల జిల్లా డిఎంహెచ్వో డాక్టర్ విజయమ్మ అన్నారు. మంగళవారం స్థానిక బాపట్ల ఎన్జీవో హోమ్ లో జరిగిన బాపట్ల జిల్లా ల్యాబ్ టెక్నీషియన్లు, సబ్ యూనిట్ అధికారుల నెలవారి మలేరియా సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన విజయమ్మ తెలిపారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ టెక్నీషియన్లు కచ్చితంగా సమయపాలన పాటిస్తూ రోగులకు ఉన్నత ప్రమాణాలకు అనుగుణంగా వ్యాధి నిర్ధారణ చేసినప్పుడే రోగులకు సరైన న్యాయం జరుగుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. ల్యాబ్ లలో ఏమైనా పరికరాలు అవసరం ఉంటే కలెక్టర్ ప్రారంభించిన బాపట్ల సేతు యాప్లో వైద్యాధికారి ద్వారా కావలసిన వస్తువులను ఇండెంట్ పెట్టాలని ఆదేశించారూ. కార్యక్రమంలో వైద్యాధికారులు ల్యాబ్ టెక్నీషియన్లు పాల్గొన్నారు.

# ఆశావర్కర్లు సమ్మె నోటీసు అందజేత







రేపల్లె, మేజర్‌న్యూస్: ఆశవర్కర్స్ కి కనీసవేతనాలు,సెలవులు అమలుచేయాలని ప్రమాదభరితమైన లేబర్ కోడ్స్ రద్దుచేయాలని ఫిబ్రవరి 12 సమ్మెలో పాల్గొంటున్నట్లు సమ్మె నోటీసులు రేపల్లె మండలం పరిధిలో ఆశావర్కర్స్ యూనియన్ గా ఆశాడే సందర్భంగా రేపల్లె టౌన్ అర్బన్ హెల్త్ సెంటర్స్ లో,మోళ్ళగుంట,విశ్వేశ్వరం పీహెచ్సీ లో మెడికల్ ఆఫీసర్స్ కి డిమాండ్స్ తో కూడిన సమ్మె నోటీస్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆశావర్కర్స్ యూనియన్ పి హెచ్ సి లా నాయకత్వం టీ.బుజ్జి,ఏం.దానమ్మ, గ్లోరీ,కీర్తి,ఎస్తేరురాణి లు మాట్లాడుతూ ప్రధానంగా శ్రామిక మహిళలకు నష్టం చేసే 4 లేబర్ కోడ్స్ ను రద్దుచేయాలని, గత 20 సంవత్సరాలుగా పేద ప్రజలకు ఆశావర్కర్లు ఆరోగ్య సేవలు అందిస్తున్నారు.ప్రభుత్వం మా సేవలను గుర్తించి కనీసవేతనం 26,000 అమలుచేయాలి,అన్ని రకాల సెలవులు ఇవ్వాలి, సంక్షేమ పథకాలు అమలుచెయ్యాలి,ఆరోగ్య రంగానికి నిధులు కేటాయించాలి,10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి, ఎఎన్ఎం,జిఎన్ఎం శిక్షణ పొందిన ఆశాలకు పర్మినెంట్ పోస్టుల భర్తీ సందర్భంగా ప్రాధాన్యత కల్పించాలి అనే డిమాండ్స్ తో జరుగుతున్న ఫిబ్రవరి 12 నా సమ్మెలో ఆశా వర్కర్స్ పాల్గొంటున్నట్లు తెలిపారు.

## స్కీం వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: స్కీం వర్కర్లైన అంగనవాడి, ఆశ, మధ్యాహ్న భోజన కార్మికులు, పాఠశాల ఆయాలు, ఈవోఏలు, తదితర వారికి కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని, మంగళవారం మొగులూరు గ్రామంలో స్కీమ్ వర్కర్లజనరల్ బాడీ సమావేశం మధ్యాహ్న భోజన కార్మికుశ్రీబ యూనియన్ అధ్యక్షులు గుంటగాని నాగమ్మ అధ్యక్షతన జరిగినది. అనంతరం మాలకొండయ్య మాటాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులు నెలకు 3000 ప్రకారం అనేక సంవత్సరాలు చేస్తున్న నేటికీ కనీస వేతనం లేదని, మెనూ చార్జీలు ఒక్కొక్క విద్యార్థికి రూ 20 ఇవ్వాలని ,మధ్యాహ్న భోజన పథకంలో కార్పొరేటర్ స్వచ్ఛంద సంస్థలు, కేంద్రీకృత వంటశాలపై నిషేధించాలని, ప్రైవేటీకరణ ఆపాలని, గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని, 12 నెలలకు వేతనాలు ఇవ్వాలని, పాఠశాల శానిటేషన్ వర్కర్స్‌కి ప్రతి నెల 5వ తేదీ లోపు వేతనాలు చెల్లించాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, సంవత్సరానికి రెండు జతల యూనిఫామ్ ఇవ్వాలని, శానిటేషన్ కార్మికులందరినీ 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, సెలవులు మంజూరు చేయాలని, ఈ డిమాండ్స్ పై ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొని కేంద్ర, రాష్ట్ర పార్లమెంట్, అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో నిధులు పెంచి కనీస వేతనం కోసంప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలనివారన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకురాలు ఎస్.బాల గురువమ్మ, మధ్యాహ్న భోజన యూనియన్ నాయకులు సోమన బోయిన రమణమ్మ, నరసమ్మ, పాఠశాల శానిటేషన్ వర్కర్స్ యూనియన్ నాయకులు జి.మిరియమ్మ, ఎనుబరి ప్రభావతి, పోకూరి నారాయణమ్మ, మెడబలిమి జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ వర్కర్లు,హెల్పర్లకు కనీసవేతనాలు అమలుచేయాలి



బాపట్ల, మేజర్‌న్యూస్: ఈనెల 12వ తేదీ అంగనవాడి సమస్యలపై సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు డిమాండ్ చేసింది.అంగన్వాడీల వేతనాలు పెంపుదల కోసం ప్రాజెక్ట్ కార్యాలయాలు వద్ద ఆందోళనలు పిలుపులో బాగంగా ఐసిడిఎస్ బాపట్ల ప్రాజెక్ట్ ఆఫీసు వద్ద చేతుల పిడికిలి బిగబట్టి నిరసన తెలిపారు. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి రేఖ ఎలిజిబెత్ మాట్లాడుతూ ఐసిడిఎస్ కి ప్రభుత్వాలు బడ్జెట్లో నిధులు తగ్గించటం వల్ల సరైన మౌలిక సదుపాయాలు,మంచి నాణ్యమైన ఆహారం,ఐసిడిఎస్ వ్యవస్థలో భాగమైన వర్కర్లు, హెల్పర్లు సరైన వేతనాలు,ఉద్యోగ భద్రత కల్పించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి,ప్రధానంగా అంగన్వాడీ వర్కర్ల,హెల్పర్స్ ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనాలు,పెన్షన్,PF,ESI సామాజిక భద్రత సౌకర్యాలు అమలుచేయాలి, అంగన్వాడీలకు 26,000, కనీసవేతనాలు మరియు 10,000 పెన్షన్ చెల్లించాలి,రిటైర్ అయిన అంగన్వాడీలకు సుప్రీంకోర్టు తీర్పుప్రకారం గ్రాట్యుటీ చట్టం అమలుచేయాలి, ఐసిడి ఎస్ ప్రైవేటీకరించరాదు,ఎఫ్ఆర్ఎస్ యొక్క ఇ-కెవైసి పేరుతో లబ్ధిదారులను తొలగించరాదు,డిజిటలైజేషన్ ఫీ=హా పేరుతో అంగన్వాడీ వర్కర్లు,హెల్పర్లను వేధించకూడదు, ఐసిడిఎస్ కు సంబంధం లేని అదనపు పనులైన పెన్షన్ పంపిణీ లాంటి ఇతర పనులు అప్పగించరాదు, ఈ కార్యక్రమంలో రేపల్లె ప్రాజెక్ట్ అధ్యక్షురాలు శైల శ్రీ,,కార్యదర్శి హేమమాలిని, కోశాధికారి సీత తదితరులు పాల్గొన్నారు.

## డిఎంహెచ్‌ఓ కార్యాలయంలో సమీక్ష సమావేశం

బాపట్ల మేజర్‌న్యూస్: బాపట్ల డీఎంహెచ్ఓ కార్యాలయం నందు మంగళవారంPC & PNDT కమిటీ సమావేశం DMÊHO విజ యమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో PC & PNDT Act అమలు విషయాల గురించి చర్చించడం జరిగింది. PC & PNDT Act ప్రతిష్టంగా అమలు అవటానికి అందరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఏరియా ఆసుపత్రి డాక్టర్లు, PC & PNDT కమిటీ సభ్యులు పఠాన్ మహమ్మద్ ఖాన్ పాల్గొన్నారు.





## సాకి కాలువను ఆధునీకరించాలి

కారంచేడు, మేజర్‌న్యూస్: సాకీ కాలువను ఆధునికరించాలని నల్లమడ రైతు సంఘం అధ్యక్షుడు కొల్లా రాజమోహన్ ప్రభుత్వాని కోరారు మంగళవారం కారంచేడు లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజమోహన్ రావు మాట్లాడుతూ. ఉప్పుటూరు, వీరన్నపాలెం, పోతుకట్ల, గ్రామాల గుండా ప్రవహించే సాకీ వాగు. శతాబ్దాల,. మరమ్మత్తులు లేక వర్షాలు వరదల కారణంగాసాకీ పూడి పోయిందని కొంతమేర ఆక్రమణకు గురి కావడం వల్ల ఎగువ ప్రాంతం నుండి వచ్చే వరద మురుగునీరు దిగువ ప్రాంతానికి ప్రవహించే అవకాశం లేకపోవడంతో వరద నీరు గ్రామాల్లోకి ప్రవేశించడం కారణంగా గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని.. ఇటీవల ముంథా తుఫాను కారణంగా పది వేల క్యూసెక్కుల వరద నీరు దిగువ ప్రాంతానికి ప్రవహించకపోవడంతో అనేక పంటను వరద కారణంగా నీట మునిగి రైతులు తీవ్రంగా నష్టపోయారని. అన్నారు. తక్షణమే నిధులు మంజూరు చేసి శాఖ వాగులు ఆధునిక రించాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో. రైతులు తదితరులు పాల్గొన్నారు.




## బాల్య వివాహాల వల్ల కలిగే ఆరోగ్య సమస్యల పట్ల అవగాహన

వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: చిన్న వయసులో గర్భం దాల్చడం వల్ల కలిగే ఆరోగ్య సమస్యల గురించి అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని క్రాఫ్ట్ ప్రోగ్రాం మేనేజర్ లక్ష్మీ ప్రసన్న తెలియజేశారు, మంగళవారం పెరవలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎం ఎల్ హెచ్ పి, ఏఎన్ఎం,ఆశా వర్కర్లకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటైన సదస్సులో క్రాఫ్ట్ ప్రోగ్రామ్ మేనేజర్ లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ బాల్యవివాహాల కారణంగా తక్కువ వయసులో గర్భం దాల్చడం వల్ల ఎదుర్కొనే సమస్యల గురించి యువతీ యువకులకు అవగాహన కలిగించాలన్నారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మస్తాన్వలి ఫుల్ సూచనలు అందజేశారు. కార్యక్రమంలో పి హెచ్ఎన్ రత్నకుమారి,సూపర్వైజర్ పున్నారావు,శ్రీనివాసరావు,క్రాఫ్ట్ కోఆర్డినేటర్లు సుధా,కీర్తన తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 12 సార్వత్రిక సమ్మెకు ఆశావర్కర్ల పిలుపు



వేటపాలెం, మేజర్‌న్యూస్: ఫిబ్రవరి 12వ తేదీన దేశవ్యాప్తంగా జరగనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఆశా వర్కర్లు పిలుపునిచ్చారు. వేటపాలెం మండలంలోని వేటపాలెం, పందిళ్లపల్లి పీహెచ్‌సీల పరిధిలో పనిచేస్తున్న ఆశా వర్కర్లు మంగళవారం మెడికల్ ఆఫీసర్లు డా. వై. స్వాతికిరణ్, డా. వై. జయకుమార్‌లకు సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆశా వర్కర్ల జనరల్ బాడీ సమావేశంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. వెంకటేశ్వరమ్మ మాట్లాడారు. ఆశా, కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణయించాలని, కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను ఆశాలుగా మార్చాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్స్‌ను రద్దు చేసి కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని కోరారు. గత రెండు దశాబ్దాలుగా పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్ల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి విడనాడాలని ఆమె తెలిపారు. ఆశాలను కార్మికులుగా గుర్తించి సమాన వేతనం, అన్ని రకాల సెలవులు, దహన సంస్కారాల ఖర్చులు, చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించడంతో పాటు సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఆరోగ్య రంగానికి జీడీపీలో 6 శాతం నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కే. రాణి, పి. శారద, ఏ. మాణిక్యం, డి. కోటమహాలక్ష్మి, కే. సౌభాగ్యం, పి.వి. విజయకుమారి, పి. లీలాభవాని, కే. సుకుమాల పాల్గొన్నారు.



## విద్యార్థులకు శక్తి టీమ్ అవగాహన

వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం మండలం కొత్తపేట పంచాయతీ పరిధిలోని మదర్ తెరిసా ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో మంగళవారం విద్యార్థులకు శక్తి టీమ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు, చీరాల డీఎస్పీ మోయిన్ సూచనలతో చీరాల 2వ పట్టణ సీఐ బి.నాగభూషణం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా శక్తి యాప్ వినియోగం, గుడ్ టచ్‌బ్యాడ్ టచ్, సైబర్ నేరాలపై జాగ్రత్తలు, పోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో 100, 112, 181, 1091, 1098 హెల్ప్‌లైన్ నంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సైలు, శక్తి టీమ్ సభ్యులు, పాఠశాల కరస్పాండెంట్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## నారాయణ కాలేజీలో విద్యార్థులకు పోలీసుల అవగాహన

చీరాల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, చీరాల డీఎస్పీ మోయిన్ సూచనలతో చీరాల పట్టణంలోని నారాయణ కాలేజీలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ ఎస్. సుబ్బారావు, చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం ఎస్సై ఏ. హరి బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శక్తి యాప్ వినియోగం, అత్యవసర పరిస్థితుల్లో మహిళలకు తక్షణ సహాయం పొందే విధానం, ఈవ్ టీజింగ్, బాల్య వివాహాల నివారణపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఈగల్ టీం ఎస్సై సురేష్, హెడ్ కానిస్టేబుల్ రామారావు, , పిసి కే. సుబ్బారావు, కాలేజీ ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

## భూసార పరీక్షలపై అవగాహన

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం పరిధిలోని పిన్నిబోయినవారిపాలెం గ్రామములో వ్యవసాయ అధికారులు,రైతు సాధికార సంస్థ సిబ్బందికి భూసార పరీక్ష విధానంపై అవగాహనా కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బాపట్ల జిల్లా వ్యవసాయ అధికారిణి ఎమ్.విజయ నిర్మల మాట్లాడుతూ జిల్లాలోని ప్రకృతి వ్యవసాయం చేయబోవు, చేసినటువంటి రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకోవలసినదిగా తెలిపినారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ విభాగం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ సయ్యద్ అత్తర్ హుస్సేన్ , అడిషనల్ భూమీ జక్కుల మోహన్ , మండల వ్యవసాయ అధికారిణి కె.శారద, టి.గోపికృష్ణ, రైతు సాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనదారులకు ప్రమాదంగా కంకర, ఇసుక



వేటపాలెం, మేజర్‌న్యూస్ : వేటపాలెం మండలం చల్లారెడ్డిపాలెం గ్రామ పంచాయతీ సచివాలయం -2 సమీపంలో ఉన్న ప్రధాన రహదారిపై రోడ్డు అంచున కంకర, ఇసుక పోయడం వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పొట్టిసు బ్బయ్యపాలెం, కటారి వారి పాలెం వైపు వెళ్లే ఈ రహదారి సముద్ర తీరం వెళ్లే మార్గంగా కూడా ఉపయో గంలో ఉండటంతో నిత్యం రద్దీగా ఉంటుంది. రోడ్డు పక్కన పోసిన కంకర, ఇసుక క్రమంగా రోడ్డుపైకి జారిపడటంతో ముఖ్యంగా రాత్రి వేళల్లో ద్విచక్ర వాహనదారులు జారి పడే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కార్లు, ఇతర వాహనాలు ఎక్కువగా రాకపోకలు సాగించే ఈ మార్గంలో భద్రతా సమస్య తలెత్తిందని తెలిపారు. గతంలో ఇదే రహదారిలో పొట్టుసుబ్బయ్యపాలెం ఎంట్రన్స్ వద్ద కంకర కారణంగా జరిగిన ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందగా, మరో యువకుడికి తీవ్ర గాయాలయ్యాయని గుర్తు చేస్తున్నారు. అప్పటినుంచి ఇలాంటి ఘటనలు పునరావృతమవుతున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రోడ్డుపైకి వచ్చిన కంకర, ఇసుకను వెంటనే తొలగించి, నిర్లక్ష్యంగా కంకర పోసిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత పంచాయతీ అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రభుత్వ కాల్స్‌పై అవగాహన: సిడిపిఓ ఝాన్సీ



వేటపాలెం, మేజర్‌న్యూస్ : అంగన్వాడీ కార్యకర్తలు ప్రభుత్వం నుంచి వచ్చే కాల్స్‌పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సిడిపిఓ తిరుమల శెట్టి ఝాన్సీ అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయ సముదాయంలోని ఐసిడిఎస్ సమావేశ మందిరంలో నిర్వహించిన అంగన్వాడీ కార్యకర్తల ప్రాజెక్టు సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. సేవా సేతు కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యాన్ని వివరిస్తూ, అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భవతులు, బాలింతలు, ఆరు నెలల నుంచి మూడు సంవత్సరాల పిల్లలకు పౌష్టికాహారాన్ని ఫేస్ క్యాప్చరింగ్ ద్వారా సకాలంలో అందించాలని తెలిపారు. గర్భవతులు, బాలింతలు, పిల్లల అభ ఐడీలు, మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లల అప్పార్ ఐడీలు పూర్తిచేయాలని, ప్రతి ఒక్కరికి ఆధార్ తప్పనిసరి అన్నారు. అంగన్వాడీ కేంద్రాలు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పనిచేయాలని, పిల్లల నమోదు, హాజరు శాతం పెంచాలని సూచించారు. ప్రధానమంత్రి మాతృ వందన యోజన కింద అర్హులైన గర్భవతులు, బాలింతలను గుర్తించి రిజిస్ట్రేషన్లు చేయాలన్నారు. ప్రీ స్కూల్ పిల్లల రోజువారీ వీడియోలను పరిశీలించి పీపీ1, పీపీ2 పుస్తకాలు, అసెస్మెంట్ కార్డులు పూర్తి చేయాలని ప్రథమ కోఆర్డినేటర్ త్రివేణి బృందం సూచించింది. ఈ సమావేశంలో సూపర్వైజర్లు, ప్రథమ టీమ్, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటి పన్ను వసూలు వేగవంతంగా పూర్తి చేయాలి



పర్చూరు, మేజర్‌న్యూస్: మండల లోని గ్రామపంచాయతీల ఇంటి పన్ను వసూళ్లను వేగవంతం గా పూర్తి చేయాలని డి డి ఓ. సిహెచ్ విజయలక్ష్మి పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. మంగ ళవారం ఎంపీడీవో కార్యాలయం సమావేశం హాల్లో గ్రామపంచాయతీ కార్యద ర్శులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటి పన్ను వసూళ్లలో అలసత్వం వహించే గ్రామ కార్యద ర్శులపై శాఖపరమైన చర్యలు తీసుకోంటామని ఇంటి పన్నులు తో పాటుగా పన్నేతరముల వసూళ్ళ వేగం పెంచాలిని. రోజుకి కనీసం 20 శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలని ,ఇంటి పన్నుల వసూళ్లలో వెనకబడిన ముగ్గురు పంచాయతీ కార్యదర్శులకు మెమోలు జారీ చేసినట్లు చెప్పారు. అలాగే ఐ.వి.ఆర్.ఎస్ కాల్స్ పై గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పిం చాలని ,ప్రజల నుండి వచ్చే జవాబులు సంతృప్తి 100 శాతం వచ్చేలా చూడాలన్నారు. గ్రామాల్లో పారి శుధ్యం పై అలసత్వం వహిం చవద్దని. ప్రతిరో జు ఇంటి ఇంటి కి తిరిగి పన్ను ల వసూ లు చేయాలని ,గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగు పడాలని . ప్రభుత్వ సర్వేలను నిర్దేశిత సమయ ములో పూర్తి చేయాలఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీడీవో షేక్ అబ్దుల్ ఖాదర్ జిలాని, గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.




## ప్రకృతి వ్యవసాయంతోనే మనుగడ

నిజాంపట్నం, మేజర్ న్యూస్: మానవ మనుగడ సారించాలంటే ప్రకృతి వ్యవసాయంతోనే సాధ్యమని మండల వ్యవసాయ అధికారి చుక్కా విజయరాజు తెలిపారు. మంగళవారం మండలంలోని గరువుపాలెం, కళ్లిఫలం, గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ విచ్చలవిడిగా రసాయన ఎరువులు వాడటం వలన భూమిలోపల వాన పాములు మరియు మొక్కలకు ఉపయోగపడే సూక్ష్మజీవులు నశించిపోతాయన్నారు. కేవలం రసాయన ఎరువులు పై ఆధారపడకుండా జీవన ఎరువులు మరియు సహజ సిద్ధమైన ఎరువుల ద్వారా వ్యవసాయం చేస్తే లాభసాటిగా ఉండటమే కాకుండా ఆరోగ్యవం తమైన పంటలు పండించవచ్చు అనిఆయన తెలిపారు. ప్రకృతి వ్యవసాయ మండల కోఆర్డినేటర్ ఏమినేడి శివకుమారి మాట్లాడుతూ ద్రవ్యామృతం, ఘనజీవామృతం, నీ మస్త్రం, అగ్నిస్త్రం, గురించి వివరించారు. అనంతరం ప్రజ్ఞం బీ ఆర్ సి లో ద్రవ జీవ అమృతం తయారీ విధానంను రైతులకు చేసి చూపించారు. కార్యక్రమంలో హైదరాబాద్ బృందం వారు మండలంలో ప్రకృతి వ్యవసాయం చేయు విధానాన్ని టీం లీడర్ వై. సుమలత వివరించారు. ఈ కార్యక్రమంలో విఏఏ బొమ్మిడి సౌందర్య, సాయి, ఐ సి ఆర్ పి రైతులు పాల్గొన్నారు.



## దీవెన ఫౌండేషన్ నేతృత్వంలో ప్యాడ్లు,పెన్నులు పంపిణీ

బాపట్ల, మేజర్‌న్యూస్: దీవెన ఫౌండేషన్ ఆధ్వర్యంలో టెన్త్ క్లాస్ చదువుకునే పిల్లలు అందరికీ సుమారు 300 మందికి పైగా మంగళవారం పరీక్ష ప్యాడ్స్, పెన్నులు గిఫ్ట్ గా ఇవ్వడం జరిగింది. ప్రతి ఏడాది ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి అభ్యసిస్తున్న పదవ తరగతి పిల్లలకు దీవెన ఫౌండేషన్ తరపున నోట్ బుక్స్, పబ్లిక్ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థిని విద్యార్థులకు కావలసిన మెటీరియల్ అందించడం, దీవెన ఫౌండేషన్ ద్వారా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని చైర్మన్ అమర్నాథ్ పేర్కొన్నారు. విద్యా సమయము చాలా విలువైనది ఆ సమయమును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. మేము చదివే సమయములో సహకారం లేక, చదువు విలువ తెలియని తల్లిదండ్రుల నుంచి సహకారం పొందులేక తీవ్ర అసమానతలను ఎదుర్కొన్నామని దీవెన ఫౌండేషన్ చైర్మన్ శీలం అమర్నాథ్ తెలియజేశారు. అదేవిధంగా పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సాంబశివరావు విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు పది పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత శాతం సాధించాలని కోరారు. ఈ సోషల్ సర్వీస్ అనేకమంది పేద విద్యార్థులకు తమ వంతు కృషి చేస్తూ ఉన్నారు నోట్స్ పెన్నులు వగేరా ఈ ఫౌండేషన్ ముఖ్య అతిథులుగా మున్సిపాల్ కమిషనర్ జి రఘునాథరెడ్డి, తాసిల్దార్ ఎస్.కె సలీమా, పాఠశాల ప్రధానోపాధ్యాయులను దీవెన ఫౌండేషన్ తరపున సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, థామస్ ,జయరావు, సమూయేలు, అబ్రహం,రమేష్, మోషే తదితరులు పాల్గొన్నారు.



## కారుమూరి హనుమంతరావు కాలనీవాసులు మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం

బాపట్ల, మేజర్‌న్యూస్: జిబిసి రోడ్డు నుండి పటేల్ నగర్ ఫస్ట్ లైన్ ద్వారా కారుమూరి హనుమంతరావు కాలనీకి వెళ్ళు రహదారిలో పటేల్ నగర్ ఫస్ట్ లైన్ చివర రోడ్డుకు అడ్డంగా పిల్లర్లు వేసి నిర్మిస్తున్న గోడను నిలిపివేసి తగు చర్యలు తీసుకోవాలని మంగళవారం మున్సిపల్ కమిషనర్ రఘునందన్ రెడ్డికి వినతిపత్రం అందించారు. కారుమూరి హనుమంతరావు నాయుడు కాలనీ వాసులు సమస్యలు పట్టించుకోవాలని వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు .

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం MARKAPURAM మార్కాపురం BAPATLA బాపట్ల



## రోడ్డుకు మరమ్మతులు చేయించండి

లింగసముద్రం, మేజర్‌న్యూస్:రాళ్లపాడు ప్రాజెక్టు మీద వెళ్లే వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రాజెక్టు మీద ఉన్న రోడ్డు గుంతల మయంగా మారింది. నిత్యం ప్రాజెక్ట్ మీద నుండి ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాలు తిరుగుతుంటాయి. పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రాజెక్ట్ పైన ప్రయాణం నరక ప్రాయంగా మారింది.రోడ్డు పూర్తిగా గోతుల మయంగా తయారైంది. ప్రకాశం, నెల్లూరు జిల్లాల అనుసంధానం గా వున్న ఈ రహదారి అధ్వాన్నంగా మారడంతో ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధ్వానంగా తయారైన రాళ్లపాడు ప్రాజెక్టు రోడ్డుపై ప్రజా ప్రతినిధులు ప్రత్యేక దృష్టి చొరవ తీసుకొని.ప్రాజెక్టు పై రోడ్డును తక్షణమే మరమ్మత్తు చేయించాలని ప్రజలు, ప్రయాణికులు, వాహనదారులు కోరుకుంటున్నారు.

## రోడ్డు బాగు చేయించాలని తహసీల్దార్‌కు వినతి



సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని చవిటి పాలెం నుండి గురిజేపల్లి వరకు గల రహదారి పూర్తిగా అధ్వాన స్థితికి చేరుకుందని రోడ్డుకు మరమ్మత్తులు చేయించి ఆదుకోవాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు చిట్టి మాల కాంతారావు మంగళవారం స్థానిక తాసిల్దార్ కే రవి బాబుకు వినతి పత్రం అందజేశారు. గతంలో పలుమార్లు ప్రజా ప్రతినిధులకు అధికారులకు మొరపెట్టుకున్న ఫలితం లేకపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రోడ్డుపై నిత్యం గ్రానైట్ బండ్లు ఎక్కువగా తిరుగుతుండడంతో రోడ్డు శిథిలావస్థకు చేరుకుందని త్వరలో మహాశివరాత్రి పండుగ రాబోతుందని ఇప్పటికైనా అధికారులు స్పందించి యుద్ధప్రాతిపదికన రోడ్డు నిర్మించాలని ఆయన తాసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉమెన్స్ డాక్టర్స్ డే వేడుక



పంగులూరు, మేజర్‌న్యూస్:ప్రజల ప్రాణాలను కాపాడడమే పరమావధిగా కృషి చేస్తున్న మహిళ వైద్యుల సేవలు ఎనలేనివి అని పంగులూరు మండలం విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మచ్చా వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షులు తక్కెళ్ళ పాటి రామకృష్ణ అన్నారు. మంగళవారం శ్రీ విశ్వకర్మ సేవా ట్రస్టు, పశీగులూరు మండల విశ్వబ్రాహ్మణ సంఘ ఆధ్వర్యంలో మండల కేంద్రం పంగులూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉమెన్స్ డాక్టర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీహెచ్సీ వైద్యురాలు డాక్టర్ బాల రాజేశ్వరి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. హాస్పటల్ సిబ్బంది సమక్షంలో డాక్టర్ బాల రాజేశ్వరిని ఘనంగా సన్మానించారు . మండల ప్రజలకు వారు చేస్తున్న సేవలను కొనియాడారు . పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ డాక్టర్ బాల రాజేశ్వరి అందరి మన్ననలు పొందారని మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. అనంతరం రోగులకు, హాస్పటల్ సిబ్బందికి అందరికీ బిస్కెట్ ప్యాకెట్లు , మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు తక్కెళ్ళ పాటి రామకృష్ణ, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మచ్చా వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి తక్కెళ్ళ పాటి నాగేంద్రప్రసాద్ , హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సాగని యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే

**ప్రజల సహకారం కోరిన కమిషనర్**

గిద్దలూరు, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే మార్కాపురం జిల్లా గిద్దలూరు మున్సిపాలిటీలో పలు కారణాల వల్ల ఆశించిన వేగంతో ముందుకు సాగడం లేదు. ఈ సర్వే ద్వారా ప్రతి కుటుంబానికి సంబంధించిన సభ్యుల వివరాలు, ఉపాధి, నివాస స్థితి, ప్రభుత్వ పథకాలకు అర్హత వంటి సమగ్ర సమాచారాన్ని యాప్‌లో నమోదు చేసి ఒకే డేటాబేస్‌లో పొందుపరచడం ప్రభుత్వ లక్ష్యం. అయితే, ప్రస్తుత సర్వే ప్రక్రియలో ఓటీపీ సాంకేతిక సమస్యలు, సర్వే సమయంలో ఇంటివారు అందుబాటులో లేకపోవడం, ఒక్కో ఇంటి వద్ద పూర్తి వివరాలు నమోదు చేయడానికి గంటల తరబడి సమయం పట్టడం వంటి సమస్యలు ఎదురవుతు



న్నాయి. అదే విధంగా రెవెన్యూ ఉద్యోగులు సర్వేతో పాటు ఇతర రెవెన్యూ విధులు కూడా నిర్వర్తించాల్సి రావడంతో తీవ్ర పనిభారం పెరిగిందని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అన్ని కారణాల వల్ల సర్వే పురోగతి మందకొడిగా కొనసాగుతోంది. అనుకున్న స్థాయిలో సర్వే ముందుకు వెళ్లడం లేదు. మంగళ వారం మున్సిపాలిటీ పరిధిలో వివిధ వార్డులలో సచివాలయం ఉద్యోగస్తులు నిర్వహిస్తున్న సర్వేను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ రమణ బాబు, సర్వే ప్రాధాన్యతను ఉద్యోగులకు, ప్రజలకు వివరించారు. ఇప్పటివరకు మున్సిపాలిటీలోని 12, 943కుటుంబాలకు గాను కేవలం1,893 కుటుంబాల సర్వేమాత్రమే పూర్తయ్యిందని సుమారు 14.6% మాత్రమే వెల్లడించారు. ప్రతిఉద్యోగి సర్వేకు ఇంటికి వెళ్ళినప్పుడు సర్వే ప్రాముఖ్యత గురించి ముందుగా తెలియజేయాలి. ప్రజలంతా సర్వేకు సహకరించి తప్పనిసరిగా తమ కుటుంబ వివరాలు నమోదు చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## లేబర్ కోడ్స్ రద్దు చేయాలి



చీమకుర్తి, మేజర్‌న్యూస్: లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, ఆశా వర్కర్లను కార్మికులుగా గుర్తించి కనీస వేతనంరూ. 26,000 ఇవ్వాలని,అన్ని రకాల సెలవులు మంజూరు చేయాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని,ఆషాల నియామకం ప్రభుత్వమే చేపట్టాలని, ఆరోగ్య రంగానికి జిడిపిలో 6% శాతం నిధులు కేటాయించాలని, ప్రభుత్వం రంగం సంస్థలు ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్స్ మీద ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మెకు కేంద్ర కార్మిక సంఘాల,స్వతంత్ర ఫెడరేషన్‌లు పిలుపునిచ్చాయి ఆశావర్కర్స్ సమ్మెలో పాల్గొంటు న్నామని చీమకుర్తి యూపిహెచ్‌ఎస్ బండ్లమూడి పిహెచ్‌సి డాక్టర్ జూ హరిణికి సమ్మె నోటీసులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు పల్లాపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం కార్మికులకు రక్షణగా ఉన్న 29 కార్మిక చట్టాలు రద్దు చేసిన నాలుగు లేబర్ కోడ్స్ అమల్లోకి తెచ్చిందని మరొకవైపు రైతాంగం, వ్యవసాయ కార్మికుల పణంగా పెడుతూ విద్యుత్ సవరణ చట్టం, 2025 విత్తన చట్టం, విబిజి రాంజీ చట్టం తీసుకొచ్చారు. వీటి వలన కార్మికులు రైతులు, కూలీల తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని మోడీ ప్రభుత్వం కార్మిక, రైతు,ప్రజా వ్యతిరేక విధానాలపై ఫిబ్రవరి 12 దేశవ్యాప్తంగా సమ్మె జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు డి రమాదేవి, ఏ.నాగమణి, బి.విజయ సుజాత, నర్మదా ఆశ వర్కర్స్ పాల్గొన్నారు

# కూటమి పాలనలో అక్రమ అరెస్టులు దారుణం

**వైసిపి నేత సయ్యద్ గౌస్ మోహిద్దీన్**



మార్కాపురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని టీడీపీ నాయకత్వంలోని కూటమికి ప్రజలు అధికారం ఇచ్చింది సేవ చేయడం కోసమని ప్రధాన ప్రతిపక్ష నేతలను అక్రమ అరెస్టులు చేసి అధికార దుర్వినియోగం చేయమని కాదని వైసీపీ మైనార్టీ అధికారప్రతినిధి సయ్యద్‌గౌస్ మోహిద్దీన్ పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏదో ఓకారణం చూపి వైసీపీ నేతలను అక్రమంగా అరెస్ట్ చేస్తున్నారని, ఈ దుర్మార్గపు చర్యలను రాష్ట్ర ప్రజలు గుర్తిస్తూనే ఉన్నారని ఆయన విమర్శించారు. కూటమి సర్కార్ తన తీరును మార్చు కోకపోతే తగిన మూల్యం చెల్లిం చుకోక తప్పదని సయ్యద్ గౌస్ మోహిద్దీన్ హెచ్చరించారు. మంచి పాలన అందించి తమకు మేలు చేస్తారన్న ఏకైక కారణంతో రాష్ట్ర ప్రజలు కూటమి పార్టీలకు అధికారాన్ని కట్టబెట్టారని,కానీ చంద్రబాబు నాయకత్వంలోని సర్కార్ వైసీపీ నేతలను అక్రమంగా అరెస్ట్ చేయడమే కాకుండా వారి ఇళ్లపై దాడులు చేయడం ధ్యేయంగా పరిపాలన కొనసాగిస్తోందని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా కూటమి సర్కార్ అక్రమ అరెస్టులు చేయడం మాని ప్రజలు ఎలా మేలు చేయాలో ఆలోచించాలని ఆయన సూచించారు. లేకపోతే కూటమి సర్కార్ కు ప్రజా కోర్టులో శిక్ష తప్పదని ఆయన స్పష్టంచేశారు.

## 12న దేశావ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

**కార్మిక, సంయుక్త కిసాన్ మోర్చా, వ్యవసాయ కార్మిక సంఘాలు పిలుపు**

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఈనెల 12న నిర్వహించనున్న దేశావ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కార్మిక, రైతాంగ సంఘాలు పిలుపునిచ్చాయి. సమ్మె సన్నాహాల నేపథ్యంలో మంగళవారం ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా, వ్యవసాయ కార్మిక సంఘాలు, రైతు, కౌలు రైతు సంఘాల సంయుక్త సమావేశం జరిగింది. సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరు రంగారావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర డిప్యూటీ సెక్రటరీ (మల్లయ్య లింగం భవన్)ఆర్ వెంకటరావు, ఎఐఎఫ్ టియు నాయకులు ఎస్. లలితకుమారి, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వీరారెడ్డి, ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జె.జయంతిబాబు, ఆచార్య రంగా కిసాన్ సంస్థ ప్రధాన కార్యదర్శి చుంచు శేషయ్య, అఖిల భారత విప్లవ రైతు సంఘ నాయకులు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ దశాబ్దాల పోరాటాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి, కార్మికులకు ప్రతికూలంగా ఉండే నాలుగు కోడ్లను తీసుకురావడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ నెల 10న జిల్లాలోని అన్ని పట్టణ, మండల కేంద్రాల్లో బైక్ ర్యాలీలు, నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని తీర్మానించారు.

## లేబర్ కోడ్ బిల్లును రద్దు చేయాలి



బల్లికురవ, మేజర్‌న్యూస్: లేబర్ కోడ్ బిల్లును రద్దు చేయాలని కోరుతూ ఈనెల 12వ తేదీ దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులు తంగిరాల వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మంగళవారం ఆషాడే సందర్భంగా గుంటుపల్లి పి హెచ్ సిలో ఆశా వర్కర్ల తో కలిసి మాట్లాడారు. ఈనెల 12వ తేదీ దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఒక్కరోజు సమ్మె చేయడం జరుగుతుందన్నారు. ఈ సమ్మెలో ఆశా,అంగన్వాడి, మధ్యాహ్న భోజనం,తదితర సంఘటిత కార్మికులు, గ్రామీణ ప్రాంతంలో పనిచేసే ఉపాధి కార్మికులు, రైతు కూలీలు,అందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అనంతరం స్థానిక వైద్యాధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ యూనియన్ నాయకులు శివ లీల, నాగమల్లేశ్వరి, భారతి, మరియకుమారి, రజిత, తదితరులు పాల్గొన్నారు.

## వీధిలైట్లు లేక తీవ్ర ఇబ్బందులు



బల్లికురవ, మేజర్‌న్యూస్: లైట్లు లేకపోవడంతో రాత్రిపూట కాలనీలు అంధకారంలో మునిగిపోతున్నాయి. దీనివల్ల పాదచారులకు, మహిళలకు అభద్రతాభావం ఏర్పడుతోంది. మండలం లోని నక్కబొక్కలపాడు గ్రామం అసిస్ట్ కాలనీ మెదటి లైన్‌లో సుమారుగా నెల నుంచి వీధి దీపాలు వెలగటం లేదు.వీధిలైట్లు లేక పాములు, విషసర్పాల సంచారంతో అక్కడ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. వీధిలైట్లు చెడిపోయినా, అధికారులు పట్టించుకోవడం లేదని, బ్లీచింగ్ పౌడర్ కూడా చల్లడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. సచివాలయాల్లో పంచాయతీ కార్యదర్శి, ఎనర్జీ అసిస్టెంట్లకు బాధ్యతలు అప్పగించినా, నిర్లక్ష్యంతో ఎల్ఈడీ లైట్ల నిర్వహణ సరిగ్గా జరగడం లేదు. ఇప్పటికైన పై అధికారులు స్పందించి వీధి లైట్లు వెలిగేలా చూడాలని కాలనీ నివాసులు కోరుకుంటున్నారు.